# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 76 | ఆదివారం 16-03-2025 | పేజీలు : 12 | వెల-6


## ఇది జగన్మాత ఆదేశం

ఉత్తరాన పరమశివుని కైలాసం ఉందన్న పవన్ కళ్యాణ్

కైలాసం, మురుగన్ వెలిసిన ప్రదేశమే భారతదేశమన్న జనసేనాని

సోషల్ మీడియాలో ఆసక్తికర స్పందన

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఉత్తరాదిన ఉన్న హిమాలయాలలో పరమశివుని కైలాసం ఉందని, దక్షిణాదిన ఆయన కుమారుడు మురుగన్ నివాసం ఉందని, వారు వెలిసిన ప్రదేశమే ఈ భారతదేశమని పేర్కొన్నారు. ఇది జగన్మాత ఆదేశమంటూ 'ఎక్స్' వేదికగా రాసుకొచ్చారు. పవన్ నిన్న జనసేన ఆవిరావే సభలో హిందీ భాష నేపథ్యంలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీయడం, ప్రకాశ్ రాజ్ కౌంటర్లు వేయడం, బీజేపీ నేతలు పవన్ కు మద్దతుగా వ్యాఖ్యలు చేయడం తెలిసిందే.



## పారిశుద్ధ్య కార్మికులతో కలిసి టీ తాగిన నారా లోకేశ్

మంగళగిరిలో పారిశుద్ధ్య కార్మికులను కలిసిన లోకేశ్

కార్మికులతో ఆప్యాయంగా ముచ్చటించిన వైనం

వారిని సత్కరించి, కానుకల బహూకరణ

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇవాళ మంగళిగిరిలోని ఆలాౕే అరేబియన్ రెస్టారెంట్ వద్ద పారిశుద్ధ్య కార్మికులతో కలిసి టీ తాగారు. వారితో ఉల్లాసంగా ముచ్చటించారు. వారిని సత్కరించి, కానుకలు అందజేశారు. ఈ విషయాన్ని లోకేశ్ తన సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా వెల్లడించారు.



అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే లక్ష్యం.. గత పాలకులతో రాష్ట్రంలో విధ్వంసం..

వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేశారు

10 లక్షల కోట్ల అప్పులు మోపారు.. 85 లక్షల టన్నుల చెత్తను ఇచ్చారు.. సుస్థిర ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యం

కేంద్ర ప్రభుత్వ సాయంతో రాష్ట్రాభివృద్ధి.. మే నుంచి 'తల్లికి వందనం' అమలు.. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర ఉద్యమం కొనసాగాలి

తణుకులో నిర్వహించిన స్వరా?ంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు

పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చీపురు పట్టి పార్కును శుభ్రం చేసిన ముఖ్యమంత్రి





## అక్టోబరు నుంచి ఆకస్మిక తనిఖీలు

2లో

చెప్పకుండానే క్షేత్రస్థాయికి వస్తా..

ఎమ్మెల్యేలు పరుగులు పెట్టాల్సిందే

తణుకు చీఫ్ బ్యూరో, మార్చి, 15 : పల్లె వెలుగు

## బైరెడ్డి అంటే నేను... సిద్ధార్థ్ రెడ్డి కాదు: బైరెడ్డి శబరి

అక్క అని కూడా చూడకుండా తనపై కేసులు పెట్టించారని మండిపడ్డ శబరి

ఆడుదాం ఆంధ్రలో అవినీతి బయటకు వస్తుందని వ్యాఖ్య సిద్ధార్థ రెడ్డికి ఫుల్ బాటిల్ వేయడం అలవాటయినట్టుందని విమర్శ

2లో



# రూ.2 కోట్ల విలువైన పైపులు ఆహుతి

శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో అగ్నిప్రమాదం

వైసీపీ హయాంలో ఆగిన జల్‌జీవన్ మిషన్ పనులు

బిల్లులు రాక.. కాంట్రాక్టు రద్దు చేసుకున్న సంస్థ

అప్పట్లో కొన్న పైపులను నిర్లక్ష్యంగా వదిలేసిన అధికారులు



2లో

శ్రీసత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఇంటింటికీ కొళాయి పథకం కోసం తెప్పించి, నిల్వ చేసిన పైపులకు మంటలు అంటుకోవడంతో రూ.2.04 కోట్ల మేర నష్టం

## కేసీఆర్.. నీ కుటుంబాన్ని అదుపులో పెట్టుకో!

ఆడవాళ్లపై పెయిడ్ ఆర్టిస్టులతో నీచభాష మాట్లాడిస్తారా?

తెలంగాణలో ఎప్పుడూ లేని పైశాచిక సంస్కృతి తెచ్చారు

సమాజానికి ఇదో చీడ పురుగులా మారే ప్రమాదం

సోషల్ మీడియా నియంత్రణకు అవసరమైతే చట్టం

జర్నలిస్టు ముసుగేసినా క్రిమినల్‌గానే చూస్తాం

అసెంబ్లీలో సీఎం రేవంత్ ఫైర్

దుబాయ్ గుట్టు తన దగ్గర ఉందని హెచ్చరిక

2లో



యూట్యూబ్, సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని, జర్నలిస్టుల ముసుగు వేసుకొని తన కుటుంబంపై నీచమైన భాష వాడుతూ ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తున్న వారిని సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కిరాయి మూకలను అడ్డం పెట్టుకొని పథకం ప్రకారం చేపడుతున్న ప్రచారం వెనుక కేసీఆర్ కుటుంబం ఉందని, ఆయనే వాళ్లను అదుపులో పెట్టుకోవాలని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఇలాంటి పైశాచిక పోకడలను ప్రోత్సహిస్తే ఎవ్వరినీ వదిలేది లేదని,

# అక్టోబరు నుంచి ఆకస్మిక తనిఖీలు

'నేను 1995లో సీఎంగా ఉన్నప్పుడు బయటకొస్తున్నానంటే అందరూ అలర్ట్ అయిపోయేవారు. అందరూ హుషారు అయిపోయేవారు. ఇప్పుడు మాత్రం ఇంకా సమయం ఇస్తున్నా. అక్టోబరు 2 తర్వాత ఏ ఊరు వస్తున్నానో చెప్పను. రెండు, మూడు గంటలు ముందు చెప్పి నేరుగా అక్కడికే వస్తా. ఆకస్మికంగా తనిఖీ చేస్తా." అని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చానని, ఎందుకు పరిశుభ్రం కాలేదో మీ ఎమ్మెల్యేని, కలెక్టరును నిలదీస్తానని అన్నారు. "మీకు సమయం ఇచ్చాను సమస్యలు పరిష్కరించండి. ఇంతకుముందు ఈ మాత్రం కూడా సమయం ఇచ్చే వాడిని కాదు. ఇప్పుడలా కాదు.. స్వచ్ఛాంధ్రప్రదేశ్ అనే కాదు.. నేనేమి చూస్తానో అప్పుడే చెబుతా. ఆకస్మిక తనిఖీ చేస్తా. పాలనా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తా." అని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో శనివారం నిర్వహించిన 'స్వరా?ంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఎమ్మెల్యేలను పరుగులు పెట్టిస్తా. ఒక ఆశయం కోసం మనమంతా పనిచేయాలి. దాన్ని నెరవేర్చుకోవాలి. టీడీపీ, బీజేపీ, జనసేన కలయికను రాష్ట్ర ప్రజలు ఆమోదించారు. ఆశీర్వదించారు. రాష్ట్రాభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నాం. కేంద్రం సహకారంతో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టింది" అని పేర్కొన్నారు.

**గత ముఖ్యమంత్రి వచ్చారా?** గత ముఖ్యమంత్రి ఎప్పుడైనా ఇలా ప్రజల మధ్యకు వచ్చారా? అని చంద్రబాబు స్థానికులను ప్రశ్నించారు. "గత సీఎం ఇలా వచ్చి మీటింగ్ పెట్టారా? ఎవరికైనా మైక్ ఇచ్చారా? పరదాలు కట్టుకుని వచ్చేవారు. విమానంలో వచ్చినా కింద చెట్లను నరికేసేవారు" అంటూ పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పరిపాలనలో మార్పులు తేవడానికే తాను ప్రజల మధ్యకు వస్తున్నట్టు చెప్పారు. "గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. 10 లక్షల కోట్ల అప్పుల భారం ప్రజలపై మోపారు. ఆ అప్పులకు వడ్డీలు కడుతున్నాం. మీ కష్టాలు తీర్చేందుకు అభివృద్ధి, సంక్షేమం సమానంగా నడిపేందుకు ప్రయత్నిస్తున్నా. నాలుగోసారి సీఎంగా ఉన్న నాకే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చూశాక వెసులుబాటు కనిపించడం లేదు. అయినప్పటికీ ప్రజల సహకారంతో రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా" అని చంద్రబాబు తెలిపారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**47 ఏళ్లుగా..** 1978, మార్చి 15వ తేదీ.. 47 ఏళ్ల క్రితం ఇదే రోజు నేను మొదటిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టా. ఈ రాష్ట్రంలో ఎవ్వరికీ దక్కని అసాధారణ గౌరవం నాకు దక్కింది. తెలుగు ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం. పాలనలో సంస్కరణలు తెస్తున్నా. 2019లో గెలిపించే ఉంటే విభజిత రాష్ట్రాన్ని ఎక్కడికో తీసుకెళ్లేవాళ్లం. నా తప్పులు కూడా ఉన్నాయి. ప్రతిసారీ వైకుంఠపాళి అవుతుంది. గుజరాత్‌లో సుదీర్ఘ కాలంగా బీజేపీ ప్రభుత్వం ఉంది. అలా సుదీర్ఘ కాలం అవకాశం ఇస్తే స్థిర నిర?యాలకు అవకాశం ఉంటుంది. గత పాలకులు చెత్తపై పన్నువేశారు. మీ పట్టాదారు పాస్‌పుస్తకాల పైన వారి బొమ్మ వేశారు. రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చి లక్షల ఎకరాల భూములు కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రైవేట్ భూములు 22ఏ కింద పెట్టేశారు. చేసిన తప్పులు కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తున్నారు. గత ప్రభుత్వం ముక్కుతూ, మూలుగుతూ పింఛన్లు ఇచ్చింది. ఇప్పుడు ఏటా పింఛన్ల కోసం ప్రభుత్వం రూ.33 వేల కోట్లు వెచ్చిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.3 వేల పింఛనును రూ.4 వేలు చేశాం. కిడ్నీ వ్యాధి గ్రస్తులకు రూ.10 వేలు, మంచం పట్టిన వారికి రూ.15 వేల చొప్పున పింఛను ఇస్తూ మానవత్వం చాటుతున్నాం.

**అందరికీ 'తల్లికి వందనం'** ఎన్నికల్లో చెప్పిన విధంగా 'సూపర్ సిక్స్' హామీలు నెరవేరుస్తున్నాం. మే నెల నుంచి ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ 'తల్లికి వందనం' అందిస్తాం. ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నాం. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రైతులకు రూ.20 వేలు ఇచ్చే బాధ్యత తీసుకుంటున్నాం. గత ప్రభుత్వం ధాన్యం సేకరణ, సొమ్ము చెల్లింపుల్లో ఇష్టానుసారంగా వ్యవహరించింది. కోట్ల రూపాయలు బకాయిలు పెట్టింది. మా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాకు సొమ్ములు జమ చేస్తోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుంతలే. మా ప్రభుత్వం 85 శాతం రోడ్లలో గుంతల్లేకుండా చేసింది.

**మునిసిపల్ కార్మికులను ఆదుకుంటాం** నేను ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. ప్రతి ఒక్కరూ నెలలో ఒకరోజు దీనికి కేటాయించాల్సిందే. నెలకొకసారైనా మీలో చైతన్యం తేవడానికి ప్రయత్నిస్తున్నా. స్వచ్ఛాంధ్ర కోసం ఒక కోర్సును తయారు చేస్తాను. మునిసిపల్ కార్మికులను వేదికపై నా పక్కనే కూర్చొపెట్టుకున్నానంటే వారు మన ఆరోగ్యం కాపాడుతున్నారు. ఎవరు చేయని పని వారు చేస్తున్నారని అందరూ గుర్తుపెట్టుకోవాలి. మునిసిపల్ కార్మికులను ఆదుకునే బా?ధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు ఐదేళ్లలో కనీసం డ్రెయినేజీల్లో మురికి కూడా తీయలేదు. 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారు. తణుకులో కూరగాయల మార్కెట్ చూశా. మిగిలిన కూరగాయలు అక్కడే ఉంచడంతో కుళ్లి పరిసర ప్రాంతాలు కలుషితమవుతున్నాయి. వేస్ట్‌ను కంపోస్టుగా మార్చే సాంకేతికత ఇప్పుడు వచ్చింది. రోజుకి ఒక టన్ను చెత్తతో కంపోస్టు తయారవుతుంది. మునిసిపాలిటీలో పరిశుభ్రతను పరిరక్షించేందుకు వీలుగా పొల్యూషన్ కమిటీ చైర్మన్ కృష?య్య, పురపాలకశాఖ మంత్రి నారాయణ ఒక అవగాహనకు వచ్చారు. దీనికి రూ.150 కోట్లు మంజూరు చేయబోతున్నాం.

**ప్లాస్టిక్ పెనుభూతం** ప్లాస్టిక్ పెనుభూతం ప్రకృతిని నాశనం చేస్తుంది. ప్లాస్టిక్ కారకాలతో శ్వాసకోస వ్యాధులు, క్యాన్సర్లు వస్తున్నాయి. ఢిల్లీకి రోజూ పంజాబ్ నుంచి క్యాన్సర్



రోగులతో రైలు వస్తోందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. క్యాన్సర్ కారణంగా మా అత్తగారు(ఎన్టీఆర్ సతీమణి) బసవ తారకం చనిపోయారు. ఆమె పేరిటే బసవ తారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌ను స్థాపించారు. ఇప్పుడు వేలాది మంది క్యాన్సర్ రోగులకు ఆ సంస్థ వైద్యసేవలందిస్తోంది. క్యాన్సర్ నివారణకు సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణుడు నోరి దత్తాత్రేయుడుని సలహాదారుగా నియమించాం. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్(సింగిల్ యూజ్) వస్తువుల కారణంగా అనేక అనర్థాలు జరుగుతున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. రాష్ట్రంలో ఎక్కడా కాలుష్యకారకాలు లేకుండా, ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళతాం.

**స్వఛ్ఛ భారత్ నివేదిక నాదే** 'పచ్చదనం-పరిశుభ్రత' కార్యక్రమాన్ని దేశంలో మొట్టమొదటి సారిగా ఉమ్మడి రాష్ట్రంలో నేనే ప్రారంభించా. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు 'స్వఛ్ఛ భారత్' నివేదిక ఇచ్చిందీ నేనే. స్వఛ్ఛమైన ఏపీ నా ఆశయం.. స్వరా?ంధ్ర-స్వచ్ఛాంధ్ర మా లక్ష్యం. రాష్ట్రంలో రోడ్ల మీద 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త ఉంది. దీనిలో ఇప్పటి వరకు 55 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించాం. అక్టోబరు 2 నాటికి చెత్త అనేది ఎక్కడా కనిపించకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. 2027 నాటికి మురుగునీటిని 100 శాతం శుద్ధి చేసి వ్యవసాయానికి వాడతాం.

**చీపురు పట్టిన చంద్రబాబు**

తణుకులోని ఎన్టీఆర్ పార్కులో పారిశుధ్య కార్మికులతో సీఎం చంద్రబాబు ముచ్చటించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. వారితో కలిసి ఫొటోలు దిగారు. మున్సిపల్ కార్మికుల దుస్తులు ధరించి పార్కులోని రోడ్లను కార్మికులతో కలిసి శుభ్రం చేసి, చెత్తను తొలగించారు. కార్మికులను శాలువాలతో సత్కరించారు. స్వచ్ఛాంధ్ర కోసం పారిశుధ్య కార్మికులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉమ్మడిగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ పార్కును రెండు నెలల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని మంత్రి నారాయణను ఆదేశించారు.

# బైరెడ్డి అంటే నేను... సిద్ధార్థ్ రెడ్డి కాదు: బైరెడ్డి శబరి

వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై టీడీపీ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బైరెడ్డి అంటే తానేనని... సిద్ధార్థ రెడ్డి కాదని అన్నారు. కేసులు, అరెస్టుల గురించి బైరెడ్డి మాట్లాడుతున్నారని... అక్క అని కూడా చూడకుండా తనపై కేసులు పెట్టించారని... తమ కార్యకర్తలపై దాడులు చేయించారని మండిపడ్డారు. జగన్ తల్లిని, చెల్లిని ఎలా చేశారో... ఇక్కడ కూడా అదే చేస్తున్నారని అన్నారు. సిద్ధార్థ రెడ్డికి చాలా రోజులుగా సోషల్ మీడియాలో వ్యూస్ రావడం లేదని... అందుకే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. తొమ్మిది నెలల నుంచి సిద్ధార్థ రెడ్డి ఎక్కడకు వెళ్లారని ప్రశ్నించారు. సిద్ధార్థ రెడ్డికి ఫుల్ బాటిల్ వేయడం అలవాటు అయినట్టుందని చెప్పారు. జగన్ మళ్లీ రావాలని అంటున్నారని... కల్తీ మద్యం, డ్రగ్స్, గంజాయి మళ్లీ రావాలని కోరుకుంటున్నట్టున్నారని ఎద్దేవా చేశారు. సిద్ధార్థ రెడ్డి స్క్రిప్ట్ బాగా చదువుతారని... సినిమాల్లో ట్రై చేస్తే బెటర్ అని చెప్పారు. ఆడుదాం ఆంధ్రలో అవినీతి బయటకు వస్తుందని... అవినీతి చేసినవారికి శిక్ష తప్పదని అన్నారు. తమ ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని చెప్పారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయాల్సిన అవసరం తమకు లేదని అన్నారు.

# రూ.2 కోట్ల విలువైన పైపులు ఆహుతి

వాటిల్లింది. యార్డు ఆవరణలో శుభ్రం చేసే క్రమంలో పిచ్చి మొక్కలకు సిబ్బంది నిప్పు పెట్టారు. ఎండల తీవ్రత నేపథ్యంలో మంటలు ఎగసి పైపులు అంటుకున్నాయి. పావగడ, హిందూపురం నుంచి ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోగా 80 శాతం పైపులు ఆహుతయ్యాయి. భారీగా మంటలు ఎగసిపడటంతో సమీప కాలనీల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ట్రైనీ డీఎస్పీ పావని ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చే చర్యలను పర్యవేక్షించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మడకశిరలో గత వైసీపీ ప్రభుత్వంలో జల్‌జీవన్ మిషన్ పథకం కింద రూ.34 కోట్లతో పనులు చేపట్టారు.

రాచకొండ పోలీస్ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యం మరింత బలోపేతం చేస్తాం: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

# ఘనంగా ఆర్.కె.ఎస్.సి నాలుగవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్






**మల్కాజ్గిరిపల్లె వెలుగు మార్చి 15:** రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ నాలుగవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్ నేరేడ్మెట్లోని రాచకొండ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీల ప్రతినిధులు మరియు పలువురు డీసీపీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్, కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, నేర నియంత్రణ కోసం, మహిళల భద్రత కోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో ఎన్నో విభిన్న అంశాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం రోడ్డు భద్రత పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు, పలు కళాశాలల్లో నిర్వహించిన ప్రత్యేక సెషన్లకు విద్యార్థుల నుండి విశేష స్పందన వచ్చినట్లు పేర్కొన్నారు. ఉమెన్ ఫోరమ్, రోడ్ సేఫ్టీ ఫోరమ్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ వంటి విభిన్న ఫోరమ్ ల ద్వారా రాచకొండ పోలీసులకు పలు విధాలుగా సహాయకారిగా ఉంటూ సమాజంలో నేర నియంత్రణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నందుకు ఆర్.కె.ఎస్.సి ని కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. యువతను మరియు విద్యార్థులను ఆర్.కె.ఎస్.సి లో భాగస్వామ్యం చేయాలని, వారికి క్రీడలు మరియు ప్రతిభ ప్రదర్శన వంటి పోటీల నిర్వహణ ద్వారా వారిలో మరింతగా నూతన ఉత్తేజాన్ని నింపవచ్చని, సమాజం పట్ల వారి బాధ్యతను మరింతగా గుర్తు చేయవచ్చని తెలిపారు. మహిళా భద్రతతో పాటు వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నామని, మహిళల కోసం ఉమెన్ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళాను రేపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1500 ఉద్యోగ ఖాళీలకు గాను దాదాపు 1800 మంది ఆశావహులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా, ఉద్యోగమేళాకు విశేష స్పందన వస్తున్నట్లుగా కమిషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీలకు సమాజం పట్ల ఫ్యాషన్ ఉండాలని, సంస్థలో మరిన్ని కంపెనీలు భాగస్వామ్యం తీసుకోవాలని, సభ్యులందరూ మరింత ఉత్సాహంగా రాచకొండ కమిషనరేట్ తో కలిసి పని చేయాలని, నేర నియంత్రణకు అవసరమైన తమ వంతు సూచనలను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్.కె.ఎస్.సి జనరల్ సెక్రటరీ రఘువీర్ సంస్థ యొక్క వార్షిక బ్యాలెన్స్ షీట్ సభ్యులకు చదివి వినిపించారు. రాజంబాల్ 2023-24 సంవత్సరానికి సంబంధించిన బ్యాలెన్స్ షీట్ను చదివి వినిపించారు. జాయింట్ సెక్రటరీలు ఈ సంవత్సరం ఆర్.కె.ఎస్.సి సంస్థ తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను చర్చించారు.

# కేసీఆర్.. నీ కుటుంబాన్ని అదుపులో పెట్టుకో!

ఉప్పు పాతర వేయడం ఖాయమని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తన ఓపిక నశించిందని తెలిస్తే లక్షల మంది అభిమానులు రోడ్ల మీదకు వచ్చి ఒక్కొక్కడినీ గుడ్డలూడదీసి కొడతారని హెచ్చరించారు. ప్రజాజీవితంలో ఉన్న వారిని నీచమైన భాషతో మానసికంగా దెబ్బతీసి ప్రయోజనం పొందాలని చూస్తున్న వారికి చెక్ చెప్పడం కోసం అవసరమైతే చట్టాన్ని సవరిస్తామని శనివారం సభాముఖంగా ప్రకటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి సభలో సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన తన ఇంటి ఆడపడుచులను నీచమైన భాషలో నిందిస్తూ మాట్లాడించి, వాటిని ఆడపిల్లల సోషల్ మీడియా ఖాతాల ద్వారా పోస్టింగులు చేయించడంపై తీవ్ర భావోద్వేగంతో స్పందించారు. యూట్యూబ్ ఛానళ్లు, సోషల్ మీడియా కట్టడికి సంబంధించి సభలో ఒకరోజు చర్చ జరపాలని పిలుపునిచ్చారు. పెయిడ్ ఆర్టిస్టుల్ని పార్టీ ఆఫీసులో పెట్టి, తిట్లను రికార్డు చేసి సోషల్ మీడియాలో పెట్టిన వారిపై పోలీసులు కేసులు పెడితే బీఆర్ఎస్ వారికి ఎందుకు దుఃఖం వస్తోందని ప్రశ్నించారు. ఇదే కేసీఆర్ 2014-15 మధ్యకాలంలో కొత్త ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు టీవీ 9, ఏబీఎన్‌లలో చిన్న సన్నివేశం ప్రసారం చేస్తే ఏకంగా ఏడాది కాలం బ్యాన్ చేశారని గుర్తు చేశారు. జర్నలిస్టుల ముసుగు వేసుకున్న కొందరు వ్యక్తులు తమ ఎకౌంట్లలో పెడుతున్న భాష వింటుంటే తన రక్తం మరుగుతోందన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడుతున్నామని వ్యాఖ్యానించారు. "సీఎం కుటుంబ సభ్యుల్ని అంత మాటలంటున్నారంటే మీరు మనుషులేనా? మీకు భార్యబిడ్డలు, తల్లిదండ్రులు లేరా? మీ అమ్మనో, చెల్లినో, భార్యనో ఈ రకంగా మాట్లాడితే వింటావా? అరెస్టను ఖండిస్తూ ట్విట్టర్ పోస్టును పెట్టిన వారిని(కేటీఆర్) ప్రశ్నిస్తున్నా. నా భార్యను, నా బిడ్డను తిడితే నాకు నొప్పి అయితది. ఒక ఆడబిడ్డను అవమానిస్తే మీకు నొప్పి కాదా? మనం ఏ సంస్కృతిలో ఉన్నాం" అని విపక్షాన్ని నిలదీశారు. ప్రజాజీవితంలో ఉన్న నేతలను విమర్శించడంలో తప్పులేదని, దాన్ని వదిలేసి, ఇంట్లో ఉండే ఆడోళ్ల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి నేర్చుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ పోరాట సంస్కృతిని సర్వనాశనం చేసి విష సంస్కృతిని తెచ్చి, నోటికొచ్చింది మాట్లాడించి పోస్ట్ చేస్తున్నారన్నారు. "వారు తిట్టిన తిట్లకు నా పేరు తీసేసి మీ పేరు రాసుకోండి అక్కడ. మీకు అన్నం తినబుద్ధి అయితదో నేను చూస్తా" అని కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి బలహీనుడు కాదని, ఓపిక పట్టి, మర్యాద కోసం ఉంటున్నానని గ్రహించాలని చెప్పారు. "కేసీఆర్, మీ పిల్లలకు బుద్ధి చెప్పండి. ఇది మంచిది కాదు. మాట జారితే దాని ఫలితం ఎలా ఉంటదో అనుభవిస్తారు. ఆత్మగౌరవాన్ని చంపుకుని పదవికోసం లాలూచీ పడి దిగజారే రాజకీయాలు చేయను. ఉన్నంత కాలం నిటారుగా ఉంటా. ఏదీ పడితే అది మాట్లాడితే ఇక నుంచి ఊరుకోను. కోర్టుకు పోతే బెయిలొస్తది, చేతనైనంత వరకు మానసికంగా దెబ్బతీసి ప్రయోజనం పొందాలనుకుంటున్నారేమో. అవసరమైతే చట్టాన్ని సవరిస్తాం. ఆడపిల్లలు ఆ రకమైన భాషను వాడి ఆడపిల్లలే వాళ్ల ప్లాట్‌ఫామ్‌లలో పోస్టు చేయడం మంచిదా? తెలంగాణలో ఇలాంటి సాంప్రదాయం ఎప్పుడైనా ఉందా? ఉద్యమ సమయంలోనూ ఈ తరహా భాషాప్రయోగం జరగలేదు" అన్నారు.

**జర్నలిస్టులెవరో గుర్తించండి** రాష్ట్రంలో జర్నలిస్టులెవరో మీడియా సంఘాలే గుర్తించాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వాళ్ల లిస్టులో ఉన్న జర్నలిస్టులు తప్పు చేస్తే ఏ శిక్ష వేయాలో సంఘాలే చెప్పాలని కోరారు. జాబితాలో లేనివాడు జర్నలిస్టు ముసుగు వేసుకొని వస్తే క్రిమినల్స్‌కు ఎలా జవాబు చెప్పాలో గట్లనే చెబుతామని, గుడ్డలు ఊడదీసి కొడతా అని ఘాటుగా హెచ్చరించారు. తానూ మనిషినేనని, చీమూ నెత్తురూ ఉందని, సీఎం కుర్చీలో ఉన్నందుకు అన్నింటినీ భరిస్తాననే భ్రమలు పెట్టుకోవద్దని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న నేపథ్యంలో చట్ట పరిధిలోనే అన్ని శిక్షలూ పడేట్లు చూస్తామని చెప్పారు. "ఈ విశృంఖలత్వాన్ని ఆపాలి. భవిష్యత్తులో ఇది తెలంగాణకు చీడ పురుగులా మారుతుంది. దీనిపై సభలో చర్చిద్దాం. ఒక చట్టాన్ని చేద్దాం. సభాపతి ఆదేశిస్తే సంబంధిత మంత్రి జర్నలిస్టు సంఘాలను పిలిచి మాట్లాడతారు. ఒక మంచి సంప్రదాయానికి తెలంగాణ వేదిక కావాలి. స్వీయ నియంత్రణతో పాటు రాజ్యాంగపరమైన నియంత్రణ కూడా అవసరమే" అన్నారు.

**దుబాయ్ రికార్డులు ఉన్నాయ్** ఫాంహౌసల్లో డ్రగ్స్ పార్టీలు, కోళ్ల పందాలు సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జన్వాడ ఫాంహౌసలో డ్రగ్స్ పార్టీలు, ఫాంహౌసల్లో కోళ్ల పందాలు నిర్వహించిందెవరో తెలుసునన్నారు. దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకుని చనిపోయిన వ్యక్తి ఎవరికి మిత్రుడని సీఎం సీఎం ప్రశ్నించారు. మిత్రుడు చనిపోతే శవాన్ని కూడా ఇక్కడికి తీసుకురాకుండా దుబాయ్ వెళ్లి పైరవీలు చేసి అక్కడే దహనం చేయించిన చరిత్ర ఎవరిది అని అడిగారు. సదరు వ్యక్తి సభకు వస్తే అన్ని వివరాలు అప్పుడు చెబుతానన్నారు. మొత్తం రికార్డులు దుబాయ్ నుంచి తెప్పించానని, అన్ని గుట్లు, మట్లు తన దగ్గర ఉన్నాయని వ్యాఖ్యానించారు. సమయం, సందర్భే వచ్చినప్పుడు అన్నీ ముందు పెడతానని చెప్పారు.

# ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ రక్షణ ర్యాలీ: డాక్టర్ పిడమర్తిరవి

**హైదరాబాద్ పల్లె వెలుగు మార్చి 15:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ రక్షణ ర్యాలీ నిర్వహిస్తామని ఎస్సీ ర్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారు అన్నారు ఈరోజు బిఎస్ఎఫ్ 5వ రాష్ట్ర మహాసభ బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ అధ్యక్షతన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ న్యూ సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిడపర్తి రవి గారు మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి పాలనలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని భారత రాజ్యాంగ రక్షణ బాధ్యత ప్రతి భారతీయ పౌరునిపై ఉందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ రక్షణ ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి నిత్య పూలమాల కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి నిత్య పూలమాల కార్యక్రమం ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజ్ యందు ఉన్న అంబేద్కర్ గారి విగ్రహానికి వచ్చే ఆదివారం నుంచి నిత్య పూలమాల కార్యక్రమం ఉంటుందని అన్నారు. కాన్సిరాం ఆశయాల కోసం ప్రతినిత్యం విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ఆశే సాధన కోసం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశిష్ట అతిథి గిరిజన శక్తి జాతీయ అధ్యక్షులు వెంకటేష్ చౌహాన్ మాట్లాడుతూ కాన్సిరాం గారు బహుజన రాజ్యం తెచ్చిన గొప్ప మహనీయులని వారి ఆశయ సాధన కోసం విద్యార్థి యువకులు నిరంతరం శ్రమించాలని అన్నారు. కాన్సిరాం గారి స్ఫూర్తితో పని విధానంతో బిజెపి భారతదేశంలో అధికారంలోకి వచ్చిందని కాన్సిరాం గారు. బి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవరా?లలోని పేద విద్యార్థుల కోసం పోరాడే ఏకైక విద్యార్థి సంఘం బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ అని అన్నారు, గడిచిన రెండు దశాబ్దాల కాలం నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయంతో పాటు అనేక విశ్వవిద్యాలతో పాటు అనేక కళాశాల పాఠశాలలో విద్యార్థి సమస్యల పైన బిఎస్ఎఫ్ అలుపెరగని పోరాటం చేస్తుందని ఎన్నో విద్యార్థి సమస్యల పరిష్కారా%శీ% చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకురాలు కోటగిరి ఉషారాణి, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాద వెంకట్, బిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలు రాములు, బిఎస్ఎఫ్ ఓయూ ఇన్చార్జి కల్వకుర్తి శ్రీశైలం,బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష?, హ్యూమెన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు మాధవచారి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నంద్రు నరసింహ, డాక్టర్ మీసాల మల్లేష్, ఏర్పుల శ్రావణ్, డాక్టర్ బొమ్మెర స్టాలిన్, బి ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆరెకంటి శ్రీకాంత్, పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు వలిగొండ నరసింహ, సామాజిక తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్ల అజయ్, బిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చెవుల కిషన్, బేగరి మోహన్, మాదిగ మేధావుల పురం నాయకులు దర్శనం జాన్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నవీన్ రాజ్, నాగరాజు రాజేష్, ప్రవీణ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# మాత శిశు సంరక్షణ బృందం మరియు ఆర్.బి.ఎస్.కె సిబ్బంది సమీక్ష సమావేశం: డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 15 పల్లె వెలుగు** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని సమావేశం మందిరంలో ఈరోజు , మాతా శిశు సంరక్షణ బృంద సిబ్బంది మరియు ఆర్బిఎస్కే ప్రోగ్రాం సిబ్బంది సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మరియు స్కూల్ పిల్లలకు వడదెబ్బ నుండి రక్షణ పొందుటకు ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని, వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, ఆరోగ్య కార్యకర్త మరియు ఆశా కార్యకర్తల సమన్వయంతో శిశు సంరక్షణ సిబ్బంది, నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకుని ప్రణాళికల యుతంగా, గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు నిరంతర పరీక్షలు నిర్వహించాలని, గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపాలని, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను గుర్తించి వారికి పోషకాహార పట్ల అవగాహన కల్పించాలని, సాధారణ కాన్పు ఉపయోగాలు మరియు సిజేరియన్ కాన్పు వల్ల జరిగే నష్టాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో నే ప్రసూతులను చేయించుకోవాలనే విషయాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని, సమయానుకులంగా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని బాలింతలకు తెలియజేయాలని, డి ఎం ఎన్ హెచ్ ఓ గోపాల్ రావు తెలిపారు. అలాగే ఆర్బిఎస్కే కార్యక్రమంలోని భాగంగా జిల్లాలోని అన్ని హాస్టలను, పాఠశాలలను మరియు అంగన్వాడి సెంటర్లలోని స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించాలని, పాఠశాల మరియు హాస్టల్ విద్యార్థులకు వడదెబ్బ వల్ల కలిగే నష్టాలను తెలియజెప్పి తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల స్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వారికి ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్, డాక్టర్. పవన్ కుమార్, డాక్టర్ .రణధీర్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు ఆర్బిఎస్కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం డాక్టర్స్ సిబ్బంది ,మాతా శిశు సంరక్షణ వైద్యులు మరియు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలి



## కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

పల్లె వెలుగు మార్చి 15 డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్వచ్ఛ ఆంధ్ర – స్వర? ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని, ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేశారు. శనివారం డోన్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత పై అవగాహన కల్పించడంతో పాటు, తడి – పొడి చెత్త వేర్వేరు విసరడం వంటి ముఖ్యమైన సూచనలు అందించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతినెలా మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ప్రతి పౌరుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంత అవసరమో, అలాగే పరిసరాల పరిశుభ్రత కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు స్వఛరేదంగా స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, బహిరంగంగా చెత్త వేయడం మానుకోవాలని, ప్రతి పౌరుడు



తన వంతు బాధ్యతగా పరిశుభ్రతను పాటిస్తేనే నిజమైన స్వచ్ఛతసాధ్యమవుతుందనిఎమ్మెల్యేపిలుపునిచ్చారు. కార్యక్రమం లోపాల్గొన్నప్రజలు,అధికారులు, కార్యకర్తలు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, పరిశుభ్రతపై తమ బాధ్యతను గుర్తించుకున్నారు.

# గత వైసీపీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లా అభివృద్ధి కి నోచుకోలేదు

### పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసి 20 ఏళ్ల కలను సాకారం చేసాం
### జిల్లాను పారిశ్రామికంగా , ఇరిగేషన్ పరంగా అభివృద్ధి పరుస్తాం..
### ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు పల్లె వెలుగు గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లా ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలలోపే అభివ ృద్ధి లో దూసుకుపోతుందని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. ఎమ్మిగనూర్ పట్టణంలోని వివర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ ని ఆయన ప్రారంభించారు.. ఈ సందరరేగా ఎం.పి మీడియాతో మాట్లాడాతూ కరువు, వలసలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా, ఇరిగేషన్ పరంగా అభివ ృద్ధి చేస్తామన్నారు..పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు కు శంకుస్థాపన చేసి 20 ఏళ్ల కలను సాకారం చేశామన్న ఎం.పి.. ఓర్వకల్లు లో 14 వేల కోట్లతో సెమి కండక్టర్ ఏర్పాటుకు చర్చలు జరుగుతున్నాయని, సెమి కండక్టర్ ఏర్పాటైతే జిల్లా వాసులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయాన్నారు.. ఇక ఆర్డీఎస్, గుండ్రేవుల , వేదవతి ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాలో కరువు , వలసలను నివారిస్తామని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, డైరెక్టర్ రామక ృష? ,మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు...



# స్వర్ణఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో పాల్గొన్న మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు మరియు వారి సోదరులు శ్రీ ఎన్.రఘునాథ్ రెడ్డి గారు.



ఎమ్మిగనూరు పల్లె వెలుగు,: ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి భావితరాలకు భవిష్యత్తుని ఇవ్వడమే మన లక్ష్యం కావాలి :- మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి గారు. ప్లాస్టిక్ కవర్లను నిషేదించి ప్లాస్టిక్ రహిత బ్యాగ్స్ ను మనందరం ఉపయోగిద్దాం అంటూ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణి చేసిన ఇంచార్జ్ గారు ప్రతి మూడవ శనివారం మన ఆంధ్రప్రదేశ్ లో జరిగే స్వర? ఆంధ్ర, స్వఛ ఆంధ్ర కార్యక్రమం జరపవలసిందిగా మాన్య శ్రీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి అదేశాల మేరకు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు మరియు వారి సోదరులు శ్రీ ఎన్.రఘునాథ్ రెడ్డి గారు నియోజకవర్గంలో పరిధిలో మాధవరం మరియు పెద్దకడుబుర్ టౌన్ లో పాల్గొనడం జరిగింది. అనంతరం ఇంచార్జ్ గారు అధికారులు మరియు టీడీపీ నాయకులతో పాటు చీపుర పట్టి పరుశుభ్రత లో పాల్గొన్నారు. ఆ తరవాత ఇంచార్జ్ గారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి బావితరాలకు బంగారు భవిష్యత్తు ఇవ్వడం మన అందరి బాధ్యత అంటూ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో పెద్దకడుబురు మండలం నాయకులు రమాకాంత్ రెడ్డి గారు,బసలదొడ్డి ఈరన్న గారు,కురువ మల్లికార్జున గారు,నల్లమల విజయ్ గారు,కోడిగుడ్ల యేసేబు గారు, మీసేవ ఆంజనయ్య, రామాంజులు, వెంకటేష్, ఆంజనేయ్య గణేష్ మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### -భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ
### -జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్

నంద్యాల ప్రతినిధి. మార్చి 15. పల్లె వెలుగు భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ పార్టీ రాష్ట్ర మహాసభలు సత్యసాయి జిల్లా కదిరి లో జరిగుతున్నాయి. ఈ మహాసభలకు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చెయ్యాలని జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ పిలుపునిచ్చారు నందికొట్కూరు పట్టణంలోని జగనన్న కాలనిలో రాష్ట్ర మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రం లో అధికారంలో వున్నా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడం లో విఫలమై య్యారని వారు ఆరోపించారు మహిళలకు ఉచిత బస్ పథకానికి బస్ పంచర్ అయి నడవడం లేదని వారు ఏద్దేవా చేశారు తల్లికి వందనం పథకం తల్లడిల్లిపోతుంది ఆడబిడ్డ నిధికి ఆటంకాలు ఎక్కువై య్యాయని అందువలన పథకాలు అమలు పరచడం లో కూటమి ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను వంచిస్తున్నారు తప్ప ఏ ఒక పథకం అయినా సక్రమంగా అమలు చేశారా అని కూటమి ప్రభుత్వాని సూటిగా ప్రశ్నించారు .పథకాలను అమలు పరచ్చకపోవడం వలన కూటమి ప్రభుత్వం పట్ల అప్పుడే వ్యతిరేకత మొదలైనధన్నారు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున కార్యకర్తలు హాజరై ఈ మహాసభలను జయప్రదం చెయ్యాలని వారు కోరారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల మూడో శనివారం సందర్భంగా స్వచ్ఛఆంధ్ర -స్వర్ణ దివస్ కార్యక్రమం



కర్నూలు పల్లె వెలుగు .కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రతి నెల మూడో శనివారం లో భాగంగా ఈరోజు స్వఛ ఆంధ్ర –స్వర? దివస్ కార్యక్రమంలో ఆసుపత్రి ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేసి అనంతరం ర్యాలీ నిర్వహించి ఆసుపత్రి ఆవరణ మరియు పలు విభాగాలలో పరిశుభ్రపరిచారు, ఆస్పత్రి ఆవరణ మరియు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వద్ద మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని స్లోగాన్ని వినిపించి వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బందితో కలసి ప్రతి ఒక్క వైద్య సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం భాగస్వామ్యం చేశారు. స్వఛ ఆస్పత్రి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ఆసుపత్రి పలు విభాగాలలో శుభ్రంగా ఉన్నప్పుడే వ్యక్తుల ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు మరియు డా.సీతారామయ్య, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్, డా.ప్రకాష్, సిఎస్ఆర్ఎం డా. హేమనలిని, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి, డా.రామ్ శివ నాయక్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా. శివబాల నగాంజన్, ఆసుపత్రి ఏడి, మల్లేశ్వరమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### జిల్లా ఇన్చార్జి ప్రత్యేక అధికారి కోన శశిధర్
### చేయి చేయి కలుపుకొని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత స్వరా?ంధ్రప్రదేశ దిశగా కృషి చేద్దాం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్
### నగర పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలి : నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి, చీఫ్ బ్యూరో మార్చి 15 పల్లె వెలుగు : నంది పత్రిక స్వరా?ంధ – స్వఛ ఆంధ్ర కార్యక్రమములో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద నిర్వహించిన స్వరా?ంధ్ర – స్వఛరేద కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ కమిషనర్ జిల్లా ఇన్చార్జి స్పెషల్ అధికారి కోన శశిధర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య లు జెండా ఊపి ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ తారకరామ స్టేడియం నుండి టౌన్ క్లబ్ కూడలి వరకు సాగింది, అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వినియోగించాల్సిన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ అక్కటుకున్నాయి. జిల్లా ఇన్చార్జి ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు స్వరా?ంధ్ర– స్వఛ ఆంధ్ర కార్యక్రమ%శీ%లో భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. శుభ్రతపై ప్రతి ఒక్కరు లోను మార్పు అనేది రావాలని అన్నారు. సమాజంలో ఏ మార్పు తీసుకొని రావాలన్నా, పారిశుద్ధం, స్వఛతే, అవినీతి నిర్మూలనకు అయినా అధికారులు, ప్రజల భాగస్వామ్యంగా ఉండాలి అని తెలిపారు. ప్రతి విద్యార్థిని,



విద్యార్థులు ప్రతి ఒక్కరికీ, తమ తల్లిదండ్రులకి స్వఛతే పైన అవగాహన కల్పించాలి అని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ శాఖలు, పాఠశాలలు, రైల్వేస్టేషన్, బస్టాండ్ మరియు ఇతర ప్రదేశాల్లో ప్రతి మూడవ శనివారం స్వరా?ంధ్ర – స్వఛరేద కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. శుభ్రత మీద ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలనేది స్వరా?ంధ్ర – స్వఛతేంధ్ర యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఇంటి పరిసరాలు, ప్రభుత్వ స్థలాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పాటించాలనే పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రెడ్యూస్, రియుస్, రీసైకిల్ కాన్సెప్ట్ ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకొని ముందుకు తీసుకెళ్లాలని పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ ని ప్రతి ఇంటి, పరిసరాలలో వాడకుండా చూడాలని, ప్లాస్టిక్ డంప్ చేయకుండ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని కొనకుండా ప్లాస్టిక్ రహిత స్వరా?ంధ్రప్రదేశ్ మనం తీర్చిదిద్దాలని, అందుకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని తెలిపారు. నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి పొడి, తడి చెత్త సేకరణ వేరువేరుగా సేకరించాలని తెలిపారు. తూకివాకంలో తడి, పొడి ప్రాసెసింగ్ ప్లాంట్స్ ఉన్నాయని తెలిపారు. గతంలో తిరుపతి లోని చెత్తను రామాపురంలో 25 ఎకరాలలో డంపింగ్ చేసేవారు అని తెలిపారు. నగరంలో ఎక్కడ కూడా 24 గంటలు చెత్త కుప్పలు నిల్వ ఉండకూడదని తెలిపారు. ప్రతి ఇంటికి చెత్త సేకరణ కోస%శీ% వాహనాలు వస్తున్నాయని చెత్తను వేరుచేసి వారికి ఇవ్వాలని తెలిపారు. నగర పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగించకుండా తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్లాస్టిక్ వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు తెలియజేసేం దుకు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అందరి చేత స్వఛతే ప్రతిజ్ఞను చేయించి, గుడ్డ బ్యాగులను ఆవిష్కరించారు. అనంతరం న్యూ బాలాజీ కాలనీలో తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ ఆర్ ఆర్ (రెడ్యూస్ రీ యూజ్ రీసైకిల్ ) సెంటర్ ను జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య తో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునిక ృష?, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఉమా, రిజిస్టర్ రజిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్లాస్టిక్ రహిత - స్వచ్ఛ దివస్కార్యక్రమం

కర్నూలు పల్లె వెలుగు .. ఘనంగా ప్లాస్టిక్ రహిత స్వఛ దివస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్లాస్టిక్ రహిత – స్వఛ దివస్బి కార్యక్రమంలో భాగంగాశనివారం ఉదయం 10.00గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సెంటర్లో గల మసీదు వరకు ర్యాలీ మరియు సంత మార్కెట్ నందు గ్రామసభ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఏం.సుంకులమ్మ అధ్యక్ష వహించి ఉన్నారు. ప్రజా ప్రతినిధులు ఎం.పి.టి.సి.లు ఆలచంద్ర కళ హరిజన అనురాధ మరియు గ్రామ నాయకులు పెరుగు రంగస్వామి రెడ్డి,యుద్ధం వెంకటరమణ, సత్యనారాయణమ్మ , మందుల మురళి , యుద్ధం శ్రీకాంత్, శేక్షావలి, సి.వి రమణ, కరీం సాహెబ్,బోయ వెంకటేశ్వర్లు, గాజుల వాసు, చాకలి గోవింద్, అశోక్, ఇతర టిడిపి నాయకులు పాల్గొని ఉన్నారు. మండల స్థాయి అధికారులు మండల అభివ ృద్ధి అధికారి నాగ శేషాచల రెడ్డి మరియు విస్తరణాధికారి (పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ) జి నాగేష్ మరియు సోషల్ వెలేరే వార్డెన్ యు. కల్పన మేడం ,పంచాయతీ కార్యదర్శి ఎం నాగేశ్వరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీరామ్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు: మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర/అమరాపురం పల్లె వెలుగు మార్చి 15: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పి.సుబ్బారెడ్డి తండ్రి పాపసానిపల్లి శ్రీరామ్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. అప్పుడు శివమాలలో ఉండడం వల్ల వెళ్ళడానికి వీలుకాలేదన్నారు. ఈరోజు పాపశానిపల్లి సుబ్బారెడ్డి తండ్రి పాపశానిపల్లి శ్రీరామ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రాధాక ృష? , మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సెల్ అధ్యక్షుడు క ృష?మూర్తి, పిసి కోదండ రామ రెడ్డి, పిసి చంద్రశేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి

## ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే

**కర్నూలు, పల్లె వెలుగు** ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని జిల్లా ఇన్చార్జి ఆఫీసర్, రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నగరం లోని కొండారెడ్డి బురుజు ఎదురుగా ఉన్న ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం లో స్వరా?ంధ్ర – స్వఛ్ ఆంధ్ర కార్యక్రమం గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య , ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ 30 ఏళ్ల క్రిందట మన ఇంటికి పెద్దవారు వచ్చినప్పుడు గొడుగు, చేతి సంచి, ఇత్తడి మరచెంబు తో వచ్చేవారని, ప్రస్తుత కాలంలో అవన్నీ వెళ్లిపోయి, వాటి స్థానంలో ప్లాస్టిక్ ఆక్రమించి, ప్లాస్టిక్ సంచులు , ప్లాస్టిక్ నీటి బాటిళ్లు వచ్చాయన్నారు.. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ఆయన వివరిస్తూ, ప్లాస్టిక్ కొన్ని వందల సంవత్సరాల తరువాత కూడా నిర్వీర్యం కాకుండా అలాగే ఉండిపోతుందన్నారు..అందువల్ల ప్లాస్టిక్ అవశేషాలు మనం తినే అన్ని రకాల ఆహార పదార్థాల లో చేరి, చాలా రకాల జబ్బులు వస్తున్నాయని తెలిపారు. కాబట్టి ప్లాస్టిక్ ను మన దైనందిక జీవితం నుండి నిషేధించుకోవాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానేయాలన్నారు. ప్లాస్టిక్ ను భూమిపై పడవేయకుండా తిరిగి ఉపయోగించుకునే విధంగా చర్యలు కూడా చేపట్టాలని, మార్కెట్ కు వెళ్ళినప్పుడు చేతి సంచిని తీసుకుని వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కో అంశంతో స్వరా?ంధ్ర – స్వఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా ఈ రోజు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నివారించండి– పునర్వినియోగాన్ని ప్రోత్సహించండి అన్న అంశంతో స్వరా?ంధ్ర – స్వఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు ,వార్డులలో నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, జీవరాశులకు, ఆరోగ్యానికి చాలా నష్టం కలుగుతుందన్నార..ప్లాస్టిక్ దుష్ప్రభావం సముద్ర జలాలను కూడా ప్రభావితం చేస్తోందని, ప్లాస్టిక్ వల్ల నేల, నీరు కలుషితం అవుతున్నాయని తెలిపారు...ప్లాస్టిక్ దుష్ప్రభావాలు ఆహారంపై కూడా పడడం వల్ల క్యాన్సర్ లాంటి జబ్బులు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, పర్యావరణాన్ని కాపాడటం మన బాధ్యత అని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు..అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సమావేశంలో




పాల్గొన్న ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించి, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ప్లాస్టిక్ ఫ్రీ భోజన ప్లేట్లు,నేలను శుభ్రం చేసే ప్లాస్టిక్ ఫ్రీ మాప్ లు తదితర వస్తువుల ప్రదర్శనను తిలకించారు..తదుపరి ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో మొక్కలు నాటి, కొండా రెడ్డి బురుజు దగ్గర స్వఛతా కార్యక్రమం లో పాల్గొని రోడ్లను శుభ్రపరిచారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ. మహేశ్వర రెడ్డి , ఈఈ సురేష్ , డి.టి.సి శాంతి కుమారి ,ఆర్.టి.ఓ బర్వాత్ చౌహాన్, , హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర రెడ్డి, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ ,పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దాం



## జిల్లా ఇన్చార్జి ఆఫీసర్, రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే

**కర్నూలు, పల్లె వెలుగు**...జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిద్దామని జిల్లా ఇన్చార్జి ఆఫీసర్, రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే పేర్కొన్నారు..సమర్థవంతమైన పరిపాలనను అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులను డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ ఆఫీసర్లుగా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ స్థాయి ఐఏఎస్ అధికారులను జోనల్ ఇన్చార్జ్ ఆఫీసర్లుగా నియమించింది. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా ఇన్చార్జి అధికారి గా నియమితులైన రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే శనివారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్లో జిల్లాలో చేపడుతున్న ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా వ్యవసాయం, డ్వామా,డి ఆర్ డి ఏ జలవనరులు, వైద్యారోగ్యం, విద్యా శాఖలకు సంబంధించిన కార్యక్రమాల అమలు గురించి ఆయా శాఖల జిల్లా అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ ఆఫీసర్లు, జోనల్ ఇన్చార్జ్ ఆఫీసర్లుగా నియమించారన్నారు..జిల్లాను ప్రగతి పథంలో నడిపించడానికి వీలుగా జిల్లా కలెక్టర్ కు తగిన సహకారం, మార్గదర్శకత్వం అందించేందుకు ప్రభుత్వం ఈ వ్యవస్థ ను ఏర్పాటు చేసిందన్నారు.. నిన్ననే జిల్లా అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు, వనరుల సమీకరణ అంశాలపై జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు..జిల్లాలో పేదరిక నిర్మూలన, ఎంఎస్ఎంఈ ల ఏర్పాటు, విద్య, వైద్య రంగాల అభివృద్ధి, నీటి వనరుల వినియోగం తదితర అంశాలపై దృష్టి సారిస్తామని తెలిపారు.. ఆ దిశగా అధికారులు పని చేయాలని జిల్లా ఇన్చార్జి అధికారి ఆదేశించారు..

**జిల్లా కలెక్టర్ కు అభినందన** విద్యా శాఖకు సంబంధించి వర్చువల్ తరగతుల నిర్వహణ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులతో 500 పాఠశాలల విద్యార్థులకు విద్యా



బోధన అందిస్తూ, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ను అధిగమించడం పై జిల్లా కలెక్టర్ తీసుకున్న ప్రత్యేక చొరవ ను ప్రిన్సిపల్ సెక్రటరీ అభినందించారు..టెక్నాలజీ అమలులో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ముందుంటారని,గతంలో కడప లో పని చేసే సమయంలో భూ రికార్డుల కంప్యూటరీకరణ లో వారి పాత్ర ప్రశంసనీయమని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతి, జిల్లా అభివృద్ధి పై జిల్లా ఇన్చార్జి అధికారి ప్రతి 15 రోజులకు ఒకసారి లోతుగా సమీక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు..అందువల్ల అన్ని శాఖల అధికారులు, ఆయా శాఖల కార్యక్రమాల అమలులో పురోగతి చూపించాలని కలెక్టర్ ఆదేశించారు..జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాల గురించి కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కి వివరించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నగరపాలక మొండి బకాయిలపై ఉక్కుపాదం



## దీర్ఘకాలింగా బకాయిలు చెల్లించని గృహాల కొళాయిలు కట్
## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ

**కర్నూలు పల్లె వెలుగు**...నగరపాలక సంస్థకు దీరకాలికంగా పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బకాయిదారులపై కఠినంగా వ్యవహరించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జీ.వి. కృష? సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన టెలికానారేన్స్ ద్వారా ఆర్వోలు, రెవెన్యూ ఇంస్పెక్టర్లు, ప్రత్యేక అధికారులు, ఏఈలు, అడ్మిన్, ఎమినిటీస్ కార్యదర్శులతో పన్ను వసూళ్లపై సమీక్షిం చారు. అంతకన్నా ముందు నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ళ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరాభివృద్ధికి పన్నులు ఎంతో కీలకమైనవని, అవి లేకపోతే నగరంలో మౌలిక సదుపాయాలు కల్పించడం అసాధ్యమన్నారు. ఆస్తి పన్ను చెల్లింపునకు ఎటువంటి గడువు, రాయితీ లేదని, తక్షణమే గృహ యజమానులు, వాణిజ్య దుకాణాల వ్యాపారస్తులు పన్నులను చెల్లించాలని కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇప్పటికే మొండిబకాయి దుకాణాలను సీజ్ చేశామని, అలాగే 64 తాగునీటి కొళాయి కనెక్షన్లను కట్ చేశామని తెలిపారు. ప్రజలను ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశ్యం కాదని, ప్రజల కోసమే తమ తపన అని స్పష్టం చేశారు. ఆస్తి పన్నులు 58.41 శాతం, కొళాయి చార్జీలు 25.98 శాతం వసూళ్ళు పూర్తి అయిందని వెల్లడించారు. నగర ప్రజలు సత్వరమే పన్నులు



చెల్లించి, నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అదనపు కమిషనర్ కోరారు.కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్వో జునైద్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపండి

**జిల్లాలో మిషన్ పాట్ హెూల్ కింద పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయండి**

**రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే**

**కర్నూలు, పల్లె వెలుగు**.....జిల్లాలో ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్లో రహదారులు, భవనాలు మరియు రవాణా శాఖలో చేపడుతున్న రోడ్ల నిర్మాణాలు, ఇతర అంశాలపై అధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ సమీక్ష నిర్వహించారు..... ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో ఏవైనా ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు చేయాల్సి ఉంటే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపిస్తే మంజూరుకు చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు..రాష్ట్రంలో క్రిటికల్ గా ఉన్న రోడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరామని, త్వరలో నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. జిల్లాలో మిషన్ పాట్ హెూల్ కింద రూ.19.52 కోట్ల తో 822 కిలోమీటర్లలో జరుగుతున్న పనులకు సంబంధించి, ఇప్పటివరకు 798 కిలోమీటర్ల మేరకు పనులు పూర్తి చేసి 97 శాతం పనులు పూర్తి చేశారని, పెండింగ్ లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.. సి కేటగిరి లో నాబార్డ్ , ఎస్హెచ్ ప్లాన్, ఎండీఆర్ ప్లాన్, అదనపు ఎండీఆర్ ప్లాన్ కింద 28 పనులకు గాను 250 కిలోమీటర్లకు 101.51 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆర్ అండ్ బి ఎస్ఈ ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకొని వచ్చారు..ఎన్ హెచ్ 340 సి కి సంబంధించి 2.34 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణపు పనులను జాయింట్ కలెక్టర్, కర్నూలు మునిసిపల్ కమిషనర్ల తో సమన్వయం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సంబంధిత అధికారిని ఆదేశించారు. రవాణా శాఖ కి సంబంధించి డ్రైవర్ ల అవసరం పెద్ద ఎత్తున ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 10 వేల మంది డ్రైవర్లను శిక్షణ ఇవ్వాలని నిర?యించడం జరిగిందన్నారు..ఇందులో భాగంగా ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైవర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ను



ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందన్నారు.. ఆటోమేటెడ్ టెస్టింగ్ ట్రాక్స్ ను కూడా ప్రమోట్ చేస్తున్నామన్నారు..వాహనాల రిజిస్ట్రేషన్ లలో పెండింగ్ లేకుండా చూసుకోవాలని, ఎనోర్స్మెంట్, రిజిస్ట్రేషన్ అంశాలపై నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రటరీ డిప్యూటీ ట్రాన్స్ఫోర్ట్ ఆఫ్ కమీషనర్ ను ఆదేశించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిటిసి శాంతకుమారి, నేషనల్ హైవే ఎస్ డి సి సునీత పాల్గొన్నారు...



## మాన్యశ్రీ కాన్షీరామ్ 91 వ జయంతి వేడుకలు



**కర్నూలు పల్లె వెలుగు**...కర్నూలులోని స్థానిక బి క్యాంపు నందలి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక కార్యాలయంలో ఈ రోజు మాన్యశ్రీ కాన్షీరామ్ 91 వ జయంతి వేడుక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు కలిసి మాన్యశ్రీ కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని ఆ దిశగా బహుజనులు అందరూ ఐక్యమై పోరాడాలని కాన్షీరామ్ సూచించారని ఆమె అన్నారు. మాన్యశ్రీ కాన్షీరామ్ మహిళల పక్షపాతి అని, ఒక మహిళను ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షీరామ్ కే దక్కిందని ఆమె తెలిపారు. నీతికి నిజాయితీకి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనమే కాక అంబేద్కర్ ఆశయాలకు వారసులు కాన్షీరామ్ అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. తన జీవిత కాలం అంబేద్కర్ ఆశయ సాధనకు, సామాజిక మార్పుకోసం నిరంతరం శ్రమించి, జ్యోతిబాపూలే అంబేద్కర్, పెరియార్,సాహు మహరాజ్, నారాయణగురు సామాజిక ఉద్యమకారుల జీవితాలను అధ్యయనం చేసి వారి ఆలోచనా విధానాన్ని కొనసాగించిన మహెూన్నత వ్యక్తి మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె తెలిపారు.

## విద్యార్థి మృతి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి పై కఠిన చర్యలు తీసుకొని సంభందిత వారిని సస్పెండ్ చేయాలి.



**జమ్మలమడుగు పల్లె వెలుగు మార్చి 15** జమ్మలమడుగు పట్టణంలో నాగులకట్ట విధిలోని ఎస్సి హాస్టల్లో డిగ్రీ విద్యార్థిని మృతి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి నందు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి గారికి టిడిపి జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ చేనేత కార్మిక సంఘం నాయకులు వీరనాల శివ నారాయణ, సిరివెళ్ల లక్ష్మీనారాయణ, సిపిఐ నాయకులు ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దాసు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పీటర్, ఎంఆర్పిఎస్ నాయకులు నరసింహులు మాట్లాడుతూ పట్టణంలో ఎస్సి కాలేజి హాస్టల్ నందు నిత్యం విద్యార్థినుల ఆత్మహత్యల వరుస సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు.దీనికి ప్రధాన కారణం హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యమే నని తెలిపారు. అంతే కాకుండా ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురుప్రసాద్ హాస్టల్ రెగ్యులర్ తనిఖీలు నిర్వహించకపోవడంతో ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి అన్నారు. కేవలం ఏఎస్డబ్ల్యువో ప్రొద్దుటూరులోని తిష్ట వేసి ఏ హాస్టల్ పర్యవేక్షణ చేయకుండా చుట్టపుగా వచ్చి వెళ్తున్నాడని ఇక్కడి సమస్యలు గుర్తించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నాడు అన్నారు. ఎస్సీ హాస్టల్ వార్డెన్ ప్రభావతి కి గురు ప్రసాద్ అండదండలతోనే గతంలో నవంబర్ నెలలో ఇదే రీతిలో ఇద్దరు విద్యార్థులు హాస్టల్ లో ఆత్మహత్యాయత్నం ప్రయత్నించిన సంఘటనలో వార్డెన్ కు కె హెచ్ డబ్ల్యు ఓ పూర్తి అండదండలు ఏర్పరిచి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. కేవలం వార్డెన్ సస్పెండ్ చేయడం కాదు పర్యవేక్షణ చేసి నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ కు పూర్తి అండదండలు ఇస్తున్న ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురు ప్రసాద్ ని కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా హాస్టల్లో కొంతమంది ఒక పోస్ట్ ఉంటే అనాథరైజ్డ్ గా మిగతా వారికి ఉద్యోగం ఇచ్చి హాస్టల్ లో పెత్తనం చెలాయించే వారు కూడా ఎక్కువయ్యారు. సంబంధిత హాస్టల్లో పనిచేసే సిబ్బంది కూడా నిర్లక్ష్యం వహిస్తూ ఇష్టానుసారం వివరించడంతోనే ఈ సంఘటన పునరావృతం అవుతున్నాయి అన్నారు. ఎస్సీ కాలేజ్ హాస్టల్ లో ఆత్మ హత్య చేసుకున్నటువంటి విద్యార్థి మృతి పట్ల నిర్లక్ష్యంగా వహించిన సంబంధిత అధికారులపై హాస్టల్ సిబ్బందిపై పూర్తి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి మాట్లాడుతూ బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు ఇన్చార్జి మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆత్మహత్య పట్ల నిర్లక్ష్యం వహించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న అనంతపురంఅర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం అర్బన్ మార్చ్ 15 పల్లె వెలుగు** పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్ష లో ఉండే ముస్లిం సోదరాల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సమరస్యానికి ప్రతీక అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకుడు ఓంకార్ రెడ్డి ఆధ్వర్యంలో 6వ రోడ్డు గల మసీదు లో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమం వచ్చారు.

## స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛత దివస్ కార్యక్రమం

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ శాంతిక**



**కర్నూలు పల్లె వెలుగు** ...జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం కర్నూలు నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ %ూ%.శాంతికళ ఆద్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛత దివస్ కార్యక్రమం లో భాగంగా కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేయించడం జరిగినది. ఈ సందందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ మిషన్ లో బాగంగా ప్రతి నెలా మూడవ శనివారాన్ని “స్వచ్ఛత దివస్” గా పరిగణిస్తూ ఈ నెల “స్వచ్ఛ ఆసుపత్రి %--% ఆరోగ్యానికి మైత్రి మరియు “పరిసరాల శుభ్రత %--% ఆరోగ్యానికి భద్రత “ అనే నినాదాల తో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు హెల్త్ అండ్ వేల్నేస్స్ సెంటర్స్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు . తదుపరి ప్రోగ్రాం అధికారులు మరియు కార్యాలయ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ మీద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారిణి అరుణ గారు , స్టాటిస్టికల్ ఆఫీసర్ హేమసుందరం , డిప్యూటీ డెమో చంద్రసేకర రెడ్డి , ఆరోగ్య విద్యా బోదకురాలు పద్మావతి , డిస్ట్రిక్ట్ ఎపిడమాలజిస్ట్ వేణుగోపాల్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం,కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు





**చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది . ఎనిమిది నెలల్లోనే అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ . పెద్దగువ్వలపల్లి నుండి కల్లుకుంట క్రాస్ వరకు 75 లక్షల రూపాయలు నిధులతో బీటీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సవిత**

అనంతపురం(పెనుకొండ /రొద్దం) చీఫ్ బ్యూరో మార్చి 15 పల్లె వెలుగు. .అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతొందని మంత్రి సవిత తెలిపారు. రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి గ్రామము నుండి కల్లుకుంట క్రాస్ వరకు 75 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సవిత గారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేస్తున్నామని మంత్రి తెలిపారు.రొద్దం మండల వ్యాప్తంగా ఇప్పటికే 73 పనులు 5 కోట్ల 75 లక్షల రూపాయల తో పనులు పూర్తి చేశామని మంత్రి తెలిపారు. అదేవిధంగా త్వరలో నల్లూరు నుండి దందేపల్లి క్రాస్ వరకు 1 కోటి 20 లక్షల రూపాయలతో బీటీ రోడ్ నిర్మిస్తామని, దొడగట్ట నుండి డి ఆర్ కొట్టాల కొరకు 1 కోటి 30 లక్షలతో బీటీ రోడ్డు వేయబోతున్నామని ,ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్న నల్లురు నుండి కల్లుకుంట బ్రిడ్జి 2 కోట్ల 80 లక్షల రూపాయలతో అతి త్వరలో పూర్తి చేయబోతున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా,ఇచ్చిన మాట ప్రకారం గానే 4, వేల రూపాయలు పెన్షన్ కోడి కూయకముందే లబ్ధిదారులకు ఇస్తున్నామని ,ఇచ్చిన మాట ప్రకారం గానే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇంటికి వచ్చి చేరుతున్నాయన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టామని ,రొద్దం మండల వ్యాప్తంగా 44 గోకుల షెడ్లు నిర్మించామని, త్వరలో మరిన్ని గోకులాలు నిర్మిస్తామని మంత్రి సవిత తెలిపారు, ఎం జె పి స్కూల్ నిర్మాణానికి 20 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి పనులు జరుగుతున్నాయని ,పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ పున: ప్రారంభించి 5 రూపాయల కె పేదవాడి కడుపు నింపుతున్నామన్నారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన కరెంటు అందించడం దొడగట్టలో సబ్స్టేషన్ నిర్మాణం కూడా త్వరలో పూర్తి చేయబోతున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు . ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమము



దొర్నిపాడు మార్చి 15 పల్లె వెలుగు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి భావితరాలకు భవిష్యత్తుని ఇవ్వడమే మన లక్ష్యం కావాలి అంటూ మండల ప్రత్యేక అధికారి గోవింద నాయక్ఎంపీడీవోలు విద్యార్థులచే ప్రమాణం చేయించారు ప్రతి మూడవ శనివారం మన ఆంధ్రప్రదేశ్ లో జరిగే స్వర? ఆంధ్ర, స్వఛ్ఆంధ్ర కార్యక్రమం జరపవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు ఈ కార్యక్రమంనిర్వహిస్తున్నట్టు దొర్నిపాడు మండల ప్రత్యేక అధికారి గోవింద నాయక్ ఎంపీడీవో సావిత్రి అన్నారు మండల కేంద్రమైన దొర్నిపాడు జెడ్పి పాఠశాల విద్యార్థులచే ప్రధాన రహదారిపై విద్యార్థుల చేత స్వఛ్ఆంధ్ర,స్వరా?ంధ్ర కార్యక్రమంపైప్రమాణం చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి బావితరాలకు బంగారు భవిష్యత్తు ఇవ్వడం మన అందరి బాధ్యత అంటూ మాట్లాడారు, ఈ కార్యక్రమాన్ని మండలములోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు అధికారులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పంచాయతీ కార్యదర్శి నాగార్జున సచివాల సిబ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ముత్తంగి లో గంజాయి చాక్లెట్ల పట్టివేత



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :-మార్చి 15 పల్లె వెలుగు- ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి చాక్లెట్స్ ను అమ్ముతున్నాడనే సమాచారంతో మెదక్ డివిజన్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల ఆకస్మిక దాడి - 84 గంజాయి చాక్లెట్లు ( 465 గ్రాముల) స్వాధీనం, - బీహార్ రాష్ట్రానికి చెందిన నితీశ్ కుమార్ (25) ను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ అధికారులు. - నిందితుడు %ూ==% పక్కన ఉన్న సిల్వర్ బావర్చి హోటల్ లో రాత్రి వేళ వాచ్ మెన్ గా పనిచేస్తూ బీహార్ లో తక్కువ ధరకు చాక్లెట్లు కొనుగోలు చేసి ఇక్కడ వారికి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు వెల్లడించిన అధికారులు.

## తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి సందర్శించారు

ప్రొద్దుటూరు పల్లె వెలుగు. మార్చి 15 కాశీనాయన మండలం శ్రీ అవధూత కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రం 12-03- 2025 అటవీ శాఖ అధికారులు ఆ క్షేత్రంలో కొన్ని కొన్ని కట్టడాలను తొలగించారు. నిన్నటి దినము అనగా 14-03- 2025 శుక్రవారం సాయంత్రం కాశినాయన క్షేత్రంను తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య ఆధ్వర్యంలో సందర్శించాము. అక్కడ జరిగిన విషయాలను స్థానిక పూజారులు, పెద్దలతో మాట్లాడటం జరిగినది. 2012 నుంచి ఫారెస్ట్ వారు అనుమతులు పొందండ%శీ% జరిగింది. ఈ సంఘటన జరిగిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వ వెంటనే స్పందించిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు మరియు



పురందేశ్వరి గారు ఇంకా కొంతమంది పెద్దలు కాశీనాయన యొక్క మహిమలు ఆయన ప్రతిష్టను కేంద్రానికి తెలిపారు. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఐదు హెక్టార్లు (12:30 ఎకరాలు) భూమిని స్వామి దేవస్థానానికి ఇచ్చేలా స్వయంగా మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారు కాశీనాయన పూజారితో మరియు దేవాలయం యొక్క సంరక్షిస్తున్న పెద్దలతో స్వయంగా ఫోన్లో మాట్లాడారు. స్థానిక స్థితిగతులు తెలుసుకొని వెంటనే అక్కడ జరిగినటువంటి నష్టానికి సత్వరమే అక్కడ కట్టడానికి కావలసి నటువంటి మెటీరియల్, వర్క్ ను చేయించడానికి ఒక మనిషిని వెంటనే నియమించి త్వరగా అక్కడ పనులు వేగవంతం చేసేటట్లుగా అక్కడ కొంతమందిని నియమించడం జరిగింది. స్థానిక పూజారులు అక్కడ ఉన్న పెద్దలు ఇంత త్వరగా ప్రభుత్వం స్పందించి నందుకు ప్రభుత్వానికి ధన్యవా దాలు తెలిపారు. మేము కూడా సందర్శించడం జరిగినది. ఈ ఆలయ పురోగతికి సహకరించిన కూటమి ప్రభుత్వం పెద్దలందరికి ధన్యవాదములు తెలిపారు.

కార్యక్రమంలో కడప పార్లమెంట్ తెలుగుదేశం అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ యోజిత ఆత్మ హత్య!



బుక్కరాయ సముద్రం (అనంతరం జిల్లా )లోని మార్చ్ 15 పల్లె వెలుగు-సెంట్రల్ యూనివర్సిటీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆత్మహత్య కు పాల్పడినట్టు తెలుస్తుంది. జంతలూరి వద్ద ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ లో చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన యోజిత అసిస్టెంట్ ప్రొఫెసర్ విధులు నిర్వహిస్తున్నారు. ఐతే ఆమె శనివారం ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకొన్నట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

# స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం..



**దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేది మార్చ్,22..**

ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి,15: పల్లె వెలుగు. వెనుకబడిన తరగతుల కోసం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. 2024-25 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుక బడిన తరగతులు బిసిఎస్ (%దీజూ%) అనగా బిసి-ఎ, బిసి-బి, బిసి-ఐ అండ్ బిసి-ఇ (%దీజ-ూ, దీజ-దీ, దీజ-× డ దీజ-జు%) వర్గాల వారికి స్వయం ఉపాధి మరియు జనరిక్ ఫార్మసీ (బి- ఫార్మసీ/డి- ఫార్మసీ చదువుకున్న నిరుద్యో యువతీయువకులకు) మరియు మేదర/ కుమ్మరి శాలివాహన వాహన వారికి వృత్తి పరముగా బుట్టల అల్లకము/కుండల తయారు చేసుకుంటున్న వారి నిమిత్తము పథకముల క్రింద నిర్దేశించిన లక్ష్యముల మేరకు బ్యాంకులోను మరియు ప్రభుత్వ సబ్సిడీ తో ఆర్థిక సహాయము మంజూరు చేయుటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్థికముగా వెనుకబడిన తరగతులు ఇడబ్ల్యూఎస్ (%జుఔ%) వర్గాల వారు అనగా ఆర్యవైశ్య, రెడ్డి, మరియ, కమ్మ, బ్రాహ్మిణ్ మరియు ఇబిసి సామాజిక వర్గముల వారికి జిల్లా బిసి కార్పొరేషన్ ద్వారా వివిధ పథకములు అనగా స్వయం ఉపాధి మరియు జనరిక్ ఫార్మశి (బి-ఫార్మిశి/ది- ఫార్మశీ చదువుకున్న నిరుద్యోగ యువతీయువకులకు) పథకముల క్రింద నిర్దేశించిన లక్ష్యముల మేరకు బ్యాంకులోను మరియు ప్రభుత్వ సబ్సిడి తో ఆర్థిక సహాయము మంజూరు చేయబడతాయన్నారు. కాపు సామాజిక వర్గము వారికి అనగా కాపు, తెలగ బలిజ, ఒంటరి సామాజిక వర్గముల వారికి స్వయం ఉపాధి మరియు గ్రూపు ఎంఎస్ఎంఇ క్రింద లక్ష్యముల మేరకు బ్యాంకులోను మరియు ప్రభుత్వ సబ్సిడితో ఆర్థిక సహాయము మంజూరు చేయబడతాయన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న (బిపిఎల్) అభ్యర్థులు %ష్ట్రజూం://ఖజూశీఎఎం.ఖజూఎటంం.అఅ% ద్వారా %శీఅశ్రీఱఅవ% లో దరఖాస్తు చేసుకొనుటకు ది. 10.03.2025 నుండి 22.03.2025 వరకు అవకాశము కల్పించబడిందన్నారు. పై అర్హతలున్న లబ్దిదారులు నేరుగా వారి వారి రైస్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్టు సైజు ఫొటో, మెబైల్, ఫోనుతో మీ సేవా/గ్రామ సచివాలయము ద్వారా తీసుకోబడిన కుల ధృవపత్రము, విద్యార్హతలు, పథకము మంజూరుకు కావలసిన అనుభవం వగైరా సర్టిఫికెట్లతో దగ్గరలో ఉన్న నెట్ సెంటరు/ మీ సేవా గ్రామ సచివాలయములో ద్వారా ఈనెల 22వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెక్కు నత్తం మణి



చిత్తూరు జిల్లా బ్యూరో,పల్లె వెలుగు కుప్పం మార్చి 15 : కుప్పం మండలం చెక్కునత్తం పంచాయితీ అడవి ములకలపల్లి గ్రామంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో స్వఛ్ ఆంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతినెల మూడవ శనివారం స్వఛ్ఆంధ్ర - స్వఛ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు . స్వఛ్భారత్ ఉద్యమాన్ని 2014 అక్టోబర్ లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కునత్తం మణి తో పాటు అడవి ములకలపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోవింద పల్లె లో అఖండ శ్రీరామ జయ రామ నామ యజ్ఞసప్తహం.

సిరివెళ్ల పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో ఈనెల 17వ తారీకు నుండి అఖండ శ్రీరామ జయరామ నామ జప యజ్ఞ సప్తాహం నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు వైవి రామయ్య తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం 7 రోజులు పగలు రాత్రులు జరపబడును అలాగే ఏడు రోజుల కార్యక్రమానికి ఏడుగురు పూజ శ్రీ స్వాములవారు ప్రతిరోజు వారి వారి తేదీల ప్రకారం విచ్చేసి విశేషమైన సందేహాన్ని మార్గదర్శకం చేస్తారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి మొదటి రోజు శ్రీశ్రీ శ్రీ శివయోగేంద్ర సరస్వతి స్వాములవారు శ్రీ శారదా పీఠాధిపతులు కాకునూరు, 18వ తేదీన శ్రీ శివ శంకర స్వాముల వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మందిర ఏవం అర్చక పురోహిత ప్రముఖ విశ్వవిందు పరిషత్ ఒంగోలు, 19వ తారీకు స్వామి తురియనంద సరస్వతి స్వాములవారు చిన్మయ మిషన్ కడప, 20వ తారీకు పూజ శ్రీ జయదేవానంద స్వాములవారు (గండి) రామకృషా?నంద స్వామి శిష్యులు ఎర్రగుంట్ల, 21వ తారీకు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వాముల వారు అచలానంద ఆశ్రమం బ్రహ్మంగారిమఠం, 22వ తారీకు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ గారు హైందవ పాంచ జన్య బిరుదాంకితులు అభయ హిందూ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు భగవద్గీత ప్రచారకులు, 23వ తారీకు డాక్టర్ గరికపాటి నరసింహారావు గారు వస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ సిరివెళ్ల ప్రఖండఅధ్యక్షుడు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం స్వామీజీల ఉపన్యాసం కార్యక్రమం ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సిరివెళ్ల ప్రఖండ కార్యదర్శి కృషా?రెడ్డి, సిరివెళ్ల ప్రఖండ సహకార దర్శి నాగమల్లేశ్వర రెడ్డి, భజన భాస్కర్ రెడ్డి, బజరంగ్దళ్ రాజశేఖర్ రెడ్డి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా 16వ తారీకు సాయంత్రం గోవింద పల్లె పొలిమేరల నుండి రామాలయం వరకు అయోధ్య నుండి వచ్చినటువంటి19 అడుగుల రాముని విగ్రహంతో మేళ తాళాలతో మరియు కోలాటంతో ఊరేగింపుతో స్థానిక రామాలయం వరకు అంగరంగ వైభవంగా తీసుకెళ్లడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల వాళ్లంతా వచ్చి పాల్గొనవలసిందిగా తెలియజేయడమైనది.



## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో స్నాతకోత్సవం




చిత్తూరు జిల్లా బ్యూరో, కుప్పం పల్లె వెలుగు. మార్చి 15 : కుప్పం మండలంలోని కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా స్నాతకోత్సవం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఢిల్లీ బాబు విజయ్ కుమార్ శాస్త్రవేత్త, డి ఆర్ డి ఓ భారత ప్రభుత్వ సంస్థ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జీవితంలో డిగ్రీ పట్టా పొందడం ఒక గొప్ప మైలురాయిగా పేర్కొన్నారు. గొప్ప కలలు కనేందుకు వెనుకాడ కండి అనే నినాదాన్ని అందిపుచ్చుకోవాలని పట్టభద్రులను కోరారు. స్టార్టప్ ఎకో సిస్టంలో విప్లవాత్మక మార్పులకు సమయం సిద్ధంగా ఉందన్నారు. దృక్పదాలు, నైపుణ్యాలు నిజమైన ప్రభావం చూపుతుందన్నారు. విద్యార్థులు అందరూ వీటిని అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు చైర్మన్ బీసీ నాగరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు, వైయస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ భాస్కరన్, విభాగధిపతులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శక్తి యాప్ పట్ల మహిళలకు అవగాహన కల్పించండి:జిల్లా యస్ పి జగదీష్




అనంతపురం అర్బన్ మార్చి 15 పల్లె వెలుగు. మహిళల అమ్మాయిల, భద్రత కోసం ప్రభుత్వం రూపొందించి అమలు లోకి తీసుకొచ్చిన 'శక్తి యాప్' పట్ల జిల్లాలలో విస్తృతంగా అవగాహన కలిగించాలని పోలీస్ అధికారులు, శక్తి టీమ్ కు జిల్లా యస్ పి జగదీష్ కు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మహిళా తమ ఫోన్లలో యాప్ డౌన్లోడ్ చేసుకొని, ఆపద సమయం లో పోలీస్ వారి తక్షణ సహాయం పొందెల చైతన్యం చేయాలన్నారు. మహిళలపై జరిగే వేధింపులు, హత్యాచారాలు, ఇతర హింసాత్మక సంఘటలను నివారించవచున్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో స్వచ్ఛ ఆంధ్ర

అనంతపురం అర్బన్ మార్చి 15పల్లె వెలుగు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వచ్చే ఆంధ్ర - స్వఛ్ దివస్ ' కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించారు. ఏ. ఆర్. అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా షా ఆధ్వర్యంలో ఏ. ఆర్ .పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని, శుభ్రం చేశారు. పారలు గునపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలను పూడ్చారు.



# ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం




**నంద్యాల ప్రతినిధి. మార్చి 15.పల్లె వెలుగు** నంద్యాల రామక ృష? డిగ్రీ కళాశాల నందు శనివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామక ృష? డిగ్రీ కళాశాల డీన్స్ అఫ్ అకడెమిక్స్ ప్రగతి రెడ్డి అధ్యాపకులు ఇంతియాజ్ అహ్మద్ , శ్రావణీ కుమారి , సాధిక్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ముందుగా విధ్యార్థులు మట్లాడుతూ వారి వారి అభిప్రాయాలు పంచుకున్నారు.తరువాత అధ్యాపకులలో సాదిక్ మాట్లాడుతూ ఇపుడు వినియోగదారులు కొనే వస్తువులలో ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయి .వినియోగదారులు ఏదైనా వస్తువులు, సేవలు కొనుగోలు చేసేటప్పుడు పూర్తిగా దాని గురించి తెలుసుకోవాలి. వినియోగదారుడికి ఏదైనా వస్తు, సేవాలోపంలో మోసం జరిగినట్లయితే వెంటనే కమిషన్ను ఆశ్రయించవచ్చు. వినియోగదారులు వాణిజ్య ప్రకటనలు, వ్యాపార సంస్థల డిస్కౌంట్లకు, ఆఫర్లకు ఆకర్షితులై మోసపోతున్నారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్స్, ఇన్సూరెన్స్ కంపెనీలు, ప్రముఖ మాల్స్ ఎక్కువగా ఇటువంటివి చేస్తుంటాయి. కానీ అమలులో ఇవి కనిపించవు అందుకే వీటి పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలి అని తెలిపారు.శ్రావణీ కుమారి మాట్లాడుతూ ఎలాంటి కొనుగోళ్లు, లావాదేవీలు చేసినా వినియోగదారుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి. వారంటీ, గ్యారంటీ ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు ఇతర బిల్లులు, ఇన్వాయిస్ వంటివి జతచేయాల్సి



ఉంటుంది.వినియోగదారుల హక్కులకు చట్టపరంగా రక్షణ ఉంటుంది. కొనుగోలు చేసిన వస్తు, సేవలలో లోపాలు ఉన్నా, అమ్మకం దారులు చెప్పినదానికి, వాస్తవ వస్తుసేవలకు తేడాలు ఉన్నా, వినియోగదారుడు నష్టపరిహారాన్ని కోరే అవకాశం ఉంటుంది. కొన్ని సార్లు వినియోగదారుడికి నష్టం వాటిల్లే అవకాశం ఉంటుంది. ఇటువంటప్పుడు తనకు కలిగిన డ్యామేజిని బట్టి నష్టపరిహారాన్ని పొందే హక్కు వినియోగదారుడికి ఉంటుంది అని తెలిపారు.

# స్వచ్ఛతలో నంద్యాలని అగ్రస్థానంలో నిలుపుదాం



**-అందరం కలసి కట్టుగా పరిశుభ్ర నంద్యాలగా మారుద్దాం**

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల ప్రతినిధి. మార్చి 15. పల్లె వెలుగు** ):నంద్యాలనీ పరిశుభ్ర నంద్యాల పట్టణంగా తీర్చిదిద్దుదామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిఎన్ఎండి ఫరూక్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నెలలో మూడవ శనివారాన్ని స్వర? ఆంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని అందులో భాగంగా శనివారం నంద్యాల పట్టణంలోనీ నందమూరి నగర్ పోయే దారిలో ఉన్న తొయ్యిబా ఈద్గాలో స్వరా?ంధ్ర- స్వఛ్ఛాంధ్ర కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ , జిల్లా కలెక్టర్ జి.రాజకుమార్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు . ముందుగా స్వఛ్ఛతే పై ప్రతిజ్ఞ చేశారు. పట్టణంలో స్వరా?ంధ్ర ..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో తొయ్యిబా ఈద్గాలో చెట్లు నాటడం జరిగింది . నంద్యాల పట్టణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చెత్త నుంచి సంపద స ృష్టించి, స్వఛ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. నంద్యాలను అత్యంత పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వంటి వాటిని పడేయ వద్దని ,మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేస్తోందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో నంద్యాల పట్టణాన్ని అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. నంద్యాల ప్రశాంతతకు మారుపేరు అన్నారు . అలాగే పరిశు



భ్రతకు కేరాఫ్ ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నంద్యాల పట్టణం లో చెత్తాచెదారం పరిశుభ్రత విషయంలో అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరించి క్లీన్ నంద్యాల క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ గా నిలపాలని కోరారు. ఈ కార్యమంలో నంద్యాల పట్టణ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ ,వైద్య ఆరోగ్యశాఖ, సచివాలయ సిబ్బంది , స్థానిక టిడిపి పార్టీల నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# నంద్యాలలో నూతన విష్ణా ఆసుపత్రి ప్రారంభం



**-డాక్టర్ రవి కృష్ణ డాక్టర్ మధుసూదన రావు**

**నంద్యాల . మార్చి 15.పల్లె వెలుగు** ):నంద్యాల పద్మావతి నగర్ మెయిన్ రోడ్డులో ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్సల నిపుణులు డాక్టర్ జొన్నలగడ్డ వికాస్, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ క ృష? సాహితి ల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన విషా? ఆసుపత్రి శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి నంద్యాల ప్రముఖ వైద్యులు ప్రారంభించారు.ప్రధాన భవనాన్ని డాక్టర్ వికాస్ తండ్రి బద్రి నారాయణ ప్రారంభించగా,రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, ఐఎంఏ నంద్యాల అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన రావు, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ వసుధ రాణి, మహిళా వైద్య విభాగం నాయకులు డాక్టర్ లక్ష్మీ సౌజన్య ,డాక్టర్ నర్మద, డాక్టర్ నాగమణి, ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ లక్ష్మయ్య, ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ మురళి,డాక్టర్ జగన్, ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, ఓ పి డి ,స్పెషల్ రూమ్స్ విభాగం, జనరల్ వార్డు, ఎమర్జెన్సీ చికిత్స విభాగం, లేబరేటరీ, ఎక్సరే విభాగాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి క ృష?, డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ నంద్యాలలో అత్యాధునిక వసతులతో ఎముకలు కీళ్ల శస్త్ర చికిత్సల విభాగం, నేత్ర చికిత్సల విభాగం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డాక్టర్ జొన్నలగడ్డ వికాస్,డాక్టర్ క ృష? సాహితి వివిధ ఆస్పత్రులలో పనిచేసి నైపుణ్యం గడించారని, ఆ అనుభవంతో నూతన ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు నంద్యాల ప్రాంత ప్రజలకు అందుబాటు వ్యయంలో అందించాలని కోరారు.డాక్టర్ జొన్నలగడ్డ వికాస్, డాక్టర్ క ృష? సాహితి మాట్లాడుతూ నగరాలకు దీటుగా అన్ని రకాల అత్యాధునిక పరికరాలతో నంద్యాలలో ఆసుపత్రి ఏర్పాటు చేశామని అంకితభావంతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తామన్నారు. నూతన ఆసుపత్రి ప్రారంభం సందర్భంగా ఈనెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉచితంగా ఓపిడి సేవలు అందిస్తామని నంద్యాల ప్రాంత ప్రజలు దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా ప్రపంచ వినియోదారుల దినోత్సవం



**కొత్తపల్లి: .పల్లె వెలుగు** మండల కేంద్రమైన కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు బొల్లు ప్రసాద్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను కొన్న వస్తువుకు బిల్లు వినియోగదారునికి శ్రీరామరక్షగా ఉంటుందని బిల్లు లేనిదే అమ్మకపుదారున్ని ఏమి చేయలేమని అతి సామాన్యుడు నుంచి ఉన్నత స్థాయి వర్గానికి చెందిన వ్యక్తి వరకు ప్రతి వ్యక్తి వినియోగదారుడవుతాడని తాను కొనబోయే వస్తు సేవల విషయంలో వాటి ప్రమాణం ధర వంటి అంశాల పట్ల అప్రమత్తంగా ఉండి ఆ వస్తువు యొక్క తయారు తేదీ చివరి తేదీ వంటి విషయాలను తప్పక తెలుసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా వస్తువు గురించిన వివరాలను పరీక్షించడం వాటి గురించి వ్యాపారి చెప్పే విషయాలను వినడం తిరిగి ప్రశ్నించడం ప్రతి వినియోగదారుడు అలవర్చుకోవాలి అని విద్యార్థులకు ఆయన తెలియజేశారు. అలా కానిపక్షంలో ప్రతి వినియోగదారుడు వ్యాపారి చేతిలో దోపిడీకి గురవుతూనే ఉంటాడని ఆయన పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల వినియోదారుల రక్షణ మండల అధ్యక్షులు వినియోగదారుల మాసపత్రిక మేలుకొలుపును సమావేశం కంటే ప్రారంభంలోనే విడుదల చేశారు.

అనంతరం మండల వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు బొల్లు ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం వినియోగదారులకు కొన్ని హక్కులను ప్రసాదించిందని ప్రతి వినియోగదారుడు 8 రకాల హక్కులను కలిగి ఉంటాడని అవి భద్రత హక్కు సమాచారం



పొందే హక్కు ఎంపిక చేసుకునే హక్కు విన్నవించుకునే హక్కు పరిహారం పొందే హక్కు వినియోగదారులు విద్యను పొందే హక్కు ప్రాథమిక అవసరాలను పొందే హక్కు ఆరోగ్యకరమైన పరిసరాలను పొందే హక్కు ఈ హక్కులు ప్రతి వినియోగదారుడు తెలుసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు మల్లికార్జున నాయక్ రవీంద్రబాబు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సర్వ టెంపుల్ లో స్వచ్ఛఆంధ్ర,స్వచ్ఛ దివస్.



**శిరివెళ్ల పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అడవిలో గల నంద్యాల గిద్దలూరు రహదారి ప్రక్కన వెలిసినటువంటి శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ పరిసరాలలో శనివారం ఆలయ అధికారులు, సిబ్బంది స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల రాకపోకలతో పాటు వానర సైన్యం ఇతర వన జీవులు పరిసరాలను అపరిశుభ్రం చేస్తుండగా ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు స్వఛ్ఛ ధీవస్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భక్తులకు సూచించడం జరిగిందన్నారు.ఆలయ అధికారి నరసయ్య సిబ్బంది సీవీ రమన మాట్లాడుతూ ఆధ్యాత్మిక వైభవంతో విరాజిల్లుతున్న సర్వ లక్ష్మినరసింహస్వామి ఆలయం భక్తులు కల్మషం లేని హ ృదయంతో ప్రార్థిస్తూ కోరిన కోర్కెలు తీర్చుతూ కొంగుబంగారమై దేదీప్యమానంగా వెలుగొందుతున్న ఆలయం సర్వ లక్ష్మి నరసింహస్వామి ఆలయం అని అన్నారు. నల్లమల అడవిలో ఉన్నప్పటికీ భక్త జన సందర్శన నిత్యం ఉంటుందని అన్నారు. ప్రతిరోజు స్వామివారికి ధూప దీప నైవేద్యం తో పాటు విశేష పూజా కార్యక్రమాలు జరుగుతున్నయని ఇఓ నరసయ్య పేర్కొన్నారు. కల్మషం లేని హ ృదయంతో దైవాన్ని ఎలా ప్రార్థిస్తామో అలాగే పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత సైతం భక్తాదులకు అతి ముఖ్యమైనదని ఈ సందర్భంగా సీవి రమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పూజారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి.



**కర్నూలు పల్లె వెలుగు** .కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను తీసుకెళ్లే బస్సులు , ఆటోలు కలిగిన 350 మంది డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని వక్కెరవాగు దగ్గర ఉన్న ఫంక్షన్ హాల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా

**కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ...** వాహనం నడిపే సమయంలో డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.వాహనదారు లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, నిబంధ నలు అతిక్రమించ రాదని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు.మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు.డ్రైవర్లకు డ్రైవింగ్‌లో 5 సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు.డ్రైవింగ్ లైసెన్సులు , ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లు కలిగి ఉండాలన్నారు. అత్యవసర , ప్రమాద సమయాలలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు.

# ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ఈ రోజు తో అయిపోయాయి



**అనంతపూర్ (అర్బన్) మార్చ్ 15 పల్లె వెలుగు** ఈ రోజు తో ఇంటర్ సెకండ్ ఇయర్ అయిపోవడం తో కొంత మంది సమ్మర్ హాలిడేస్ లో ఎక్కడ పోవాలని, మరికొంతమంది విద్యార్థులు ఏ కోర్స్ తీసుకోవాలని తర్జన బర్జన చేసుకొంటున్నారు.

# మండల కేంద్రంలో పరిశుభ్రత-పారిశుద్ధ్యం కు నోచుకోని కొత్త మసీదు వీధి

### స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం ఉత్తిత్తి కార్యక్రమంగా ఫోటో ఫోజు పంచాయతీ అధికారులు




**అమరాపురం పల్లె వెలుగు మార్చి 14:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా శనివారం నిర్వహించిన స్వఛ్ఛ ఆంధ్ర స్వర? ఆంధ్ర కార్యక్రమాన్ని ఎక్కడో కొంత చెత్త ఉండే దగ్గర ఫోటో ఫోజులతో సరిపెట్టి కార్యక్రమం ముగించే క్రమంలో పంచాయతీ అధికారులు చేసిన పనులు కళ్ళకు కట్టినట్లు కనబడుతున్నాయి. వివరాల్లోకెళితే మండల కేంద్రంలో స్థానిక కొత్త మసీదు వీధి నందు రంజాన్ మాసం కావడంతో నిత్యం నమాజ్ చేయడానికి మైనారిటీ సోదరులు వచ్చే వీధిలో డ్రైనేజీ నందు పాచి ఏర్పడి విపరీతమైన కంపు మరియు దోమల బెడద ఎక్కువైందని ఈ విషయంపై స్థానిక పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన లేదని కాలనీవాసులు తెలియజేశారు. ఉత్తుత్తి పూజలతో సరిపెట్టే పంచాయతీ అధికారులు అంకితభావంతో పట్టణంలో పారిశుద్ధ్య పనులపై ద ృష్టి పెట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడం ఇలాంటి అధికారులె బాధ్యత వహిస్తారని, అలానే పారిశుద్ధ్య పనులపై ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు ఉన్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులపై స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ ద ృష్టికి తీసుకెళ్లడానికి వెనకాడబోమని వారు హెచ్చరించారు.

# కాన్షీరామ్ 91 వ జయంతి వేడుకలు




**కర్నూలు. మార్చి 15. పల్లె వెలుగు :** కర్నూలులోని స్థానిక బి క్యాంపు నందలి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక కార్యాలయంలో కాన్షీరామ్ 91 వ జయంతి వేడుక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు కలిసి కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని ఆ దిశగా బహుజనులు అందరూ ఐక్యమై పోరాడాలని కాన్షీరామ్ సూచించారని ఆమె అన్నారు. కాన్షీరామ్ మహిళల పక్షపాతి అని, ఒక మహిళను ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షీరామ్ కే దక్కిందని ఆమె తెలిపారు. నీతికి నిజాయితీకి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనమే కాక అంబేద్కర్ ఆశయాలకు వారసులు కాన్షీరామ్ అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. తన జీవిత కాలం అంబేద్కర్ ఆశయ సాధనకు, సామాజిక మార్పుకోసం నిరంతరం శ్రమించి, జ్యోతిబాపూలే అంబేద్కర్, పెరియార్,సాహు మహరాజ్, నారాయణగురు సామాజిక ఉద్యమకారుల జీవితాలను అధ్యయనం చేసి వారి ఆలోచనా విధానాన్ని కొనసాగించిన మహోన్నత వ్యక్తి కాన్షీరామ్ అని ఆమె తెలిపారు.

# ఈ నెల 16,17 వ తేదీన ఎపిపిఎస్సీ పరీక్షలు



**హాజరు కానున్న అభ్యర్థులు**
**ఎఫ్ఆర్ఒ పరీక్షకు 1250 మంది అభ్యర్థులు**
**ఎన్టీఆర్ వైద్య యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్లు పరీక్షకు 393 మంది అభ్యర్థులు**
**పరీక్ష కేంద్రాల్లోనికి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవు.**
**పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి**
**జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**

కర్నూలు పల్లె వెలుగు ....ఎపిపిఎస్సీ పరీక్షలు నిర్వహణకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాల్ లో ఏపీపీఎస్సీ వారు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలోని జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల కొరకు నిర్వహించె ఎగ్జామినేషన్స్ కు సంబంధించి సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 16 వ తేదీన నిర్వహించే ఫారెస్టు రేంజ్ అధికారి పరీక్షకు1250 మంది హాజరు కానున్నారని, 17 వ తేదీన నిర్వహించే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లకు 393 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 8 నుండి 9 గంటల వరకు మాత్రమే (గ్రేస్ పిరియడ్ తో కలిపి) పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని చెప్పారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకురావాలని పేర్కొన్నారు.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ల ఉద్యోగుల కొరకు కర్నూలులోని నంద్యాల చెక్పోస్ట్ దగ్గర గల అయాన్ డిజిటల్ ఇనిస్ట్యూట్ లో పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9.30 నుండి 12 గంటల వరకు ఉంటుందని, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందని ఎపిపిఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ వెంకట్రావు వివరించారు. మధ్యాహ్నం పరీక్షకు 1.00 గంట నుంచి 2 గంటల వరకు మాత్రమే (గ్రేస్ పిరియడ్ తో కలిపి) పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని వివరించారు. మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, ఇన్విజిలేటర్లు వద్ద కూడా మొబైల్ వుండరాదని చెప్పారు.ఎలక్ట్రానిక్ వస్తువులు



అనుమతించబడవని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. అయాన్ డిజిటల్ ఇనిస్ట్యూట్, పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, ఎమ్మిగనూరు లోని సెయింట్ జోసెఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎఫ్ఆర్ఓ పరీక్షలు ఆన్ లైన్ లో జరుగుతాయన్నారు. హాల్ టికెట్ లలో ఉన్న సూచనలు అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పరీక్ష కేంద్రాలు వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని అంబులెన్సును కూడా అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఏపీ ఎస్పీడిసియల్ వారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, ఏపీ ఎస్పీడీసీఎల్ సిబ్బంది, పోలీస్ శాఖ వారు,ఎపిపిఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఎన్ వెంకట్రావు,సెక్షన్ ఆఫీసర్ ఆర్ వి రమణ, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్షన్ ఇన్ఛార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా స్వచ్ఛఆంధ్ర స్వర్ణ ఆంధ్ర గ్రామసభ మరియు పారిశుద్ధ్య సేవా కార్యక్రమాలు






అమరాపురం పల్లె వెలుగు న్యూస్ మార్చి 15: మండల వ్యాప్తంగా అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ ఆరాధ్య మరియు ఈఓఆర్డి నాగముని ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ నందు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వఛ్ ఆంధ్ర స్వర? ఆంధ్ర గ్రామసభలతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పురవీధుల గుండా స్వయానా అధికారులు మరియు పారిశుద్ధ్య కార్మికులతో స్నేహ శైలి తో కూడిన స్వఛ్ ఆంధ్ర స్వర? ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. హేమావతి పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మండల కేంద్రంలోని సొంత మార్కెట్ వీధులలో మరియు బస్టాండ్ ఆవరణంలో మానవహారం నిర్వహించి స్వఛతేపై శ్లోకన్స్ పాడించారు. మండల వ్యాప్తంగా ఉన్న దుకాణదారులు వ్యాపారవేత్తలు కాలనీవాసులు తమ ఇంటి ముందర స్వఛతేను పాటించాలని ర్యాలీ నిర్వహిస్తూ అధికారులు కార్యక్రమం చేపట్టారు.

## వ్యవసాయ పరికరాల కొరకు దరఖాస్తు చేసుకోండి.

**- రాయితీపై వ్యవసాయ యాంత్రికను పనిముట్లు**
**-మండల వ్యవసాయ అధికారి కే మహేష్**



కొత్తపల్లి:పల్లె వెలుగు వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు వ్యవసాయ పరికరాల కోసం రైతు సేవ కేంద్రంలో దరఖాస్తు , రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేష్ తెలిపారు. శనివారం ఆయన రైతు సేవా కేంద్ర సిబ్బందితో సమావేశం నిర్వహించి బ్యాటరీస్ స్ప్రేయర్లు , తైవాన్స్ స్ప్రేయర్లు ,ట్రాక్టర్ పనిముట్లు 2024 25 సంవత్సరానికి గాను రైతులకు 50% సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను సరఫరా చేసేందుకు నిధులు మంజూరైనట్లు , జిల్లా నుండి రైతు సేవ కేంద్రాల వరకు వ్యవసాయ పనిముట్లు టార్గెట్ ఇవ్వడం అయినదని తెలిపారు. గత ఐదేళ్లుగా వ్యవసాయ శాఖ నుంచి సబ్సిడీ ద్వారా పరికరాలు పొందని సన్న, చిన్నకార రైతులు అర్హులు అన్నారు.అవసరం ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా తెలిపారు .మరింత సమాచారం కోసం స్థానిక రైతు సేవ కేంద్రంలో సంప్రదించవలసిందిగా అన్నారు

## ఏ ఘటన జరిగినా చర్యలు తప్పవు:

### డీఈఓ శ్యామ్యూల్ పాల్

కర్నూలు పల్లె వెలుగు ....ఈనెల 17 నుండి ఏప్రిల్ 1 వరకూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయి. ఏ చిన్న ఘటన జరిగినా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో జిల్లా విద్యాధికారిగా తొలిసారి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న డీఈఓ యస్.శ్యామ్యూల్ పాల్తో ధర్మపోరు ప్రతినిధి ముఖాముఖి. పరీక్షలఏర్పాట్లెలా ఉన్నాయి? వివరాలు చెబుతారా? జిల్లా వ్యాప్తంగా 517 పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పరీక్షల నిర్వహణకు 172 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో జిల్లా వ్యాప్తంగా 40,776 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇందులో 31,410 రెగ్యులర్, ప్రయివేటు 7038, అలాగే ఓపెన్ టెంత్ 2328 విద్యార్థులు రాయనున్నారు. ఇప్పటికే 172 చీఫ్ సూపరింటెండెంట్లు, 172 డిపార్ట్మెంటల్ అధికారులు, 1840 మంది ఇన్విజిలేటర్లు 7 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 12 మంది రూట్ అధికారులు, మరొక 12 మంది అదనపు రూట్ అధికారులు, 11 మంది సీ%--%సెంటర్ కస్టోడియన్ల నియామకం పూర్తిఅయ్యింది. సమస్యాత్మక కేంద్రాల వివరాలు చెబుతారా? 8 సమస్యాత్మక కేంద్రాలున్నాయి. అవి జెడ్పీహెచ్యస్ గార్గేయపురం, జెడ్పీహెచ్యస్ వసంతనగర్, జెడ్పీహెచ్యస్ ఉలిందకొండ, ఏపియంయస్ సి.బెళగల్, జెడ్పీహెచ్యస్ సీ%--%బెళగల్, జెడ్పీహెచ్యస్ దేవనకొండ, జెడ్పీహెచ్యస్ ఆస్పరి ఏ%--%సెంటర్, జెడ్పీహెచ్యస్ ఆస్పరి%--%బీ సెంటర్లు ఉన్నాయి.వీటిపై ప్రత్యేకదృష్టి సారిస్తున్నాము.

**భద్రతా ఏర్పాట్లు ఎంతవరకు పూర్తయ్యాయి.?** అన్నీ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు సెక్షన్ 144 అమలు చేయనున్నాము. 6 కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.అవి గార్గేయపురం, రామళ్ళకోట, ఉల్చాల, ఆస్పరి ఏ మరియు బి సెంటర్ ఏపియంయస్ గాజులదిన్నెలలో ఏర్పాటు చేశాము.



పరీక్షాకేంద్రాలపరిధిలో జిరాక్సు, నెట్ సెంటర్లను మూసి ఉంచాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఫేక్ న్యూస్,వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రవాణా సౌకర్యాలు ఎలా ఉన్నాయి? గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఏపియస్ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. దాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి.

**విద్యార్థుల సౌకర్యాలు?** పరీక్షాకేంద్రాలలో 24 గంటల విద్యుత్ మరియు తాగునీటి వసతి ఉంటుంది. ప్రతి పరీక్షాకేంద్రంలో వైద్య సిబ్బంది నియామకం, అందుబాటులో మెడికల్ కిట్లు ఓఆర్యస్ పాకెట్లు ఉంటాయి. వేసవి దృష్ట్యా అన్ని పరీక్షా కేంద్రాల్లో తగిన తాగునీటి సౌకర్యం కల్పించాలి. ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స వంటి సేవలకు ఒక ఎఎన్ఎంను అందుబాటులో ఉంటుంది.

**మొబ్కెల్ ఫోన్ల వినియోగంపై కట్టడి చేస్తారా?** చీఫ్ సూపరింటిండెంట్ తప్ప ఎవరి మొబ్కెల్ ఫోన్ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించం. చీఫ్ సూపరింటిండెంట్ మినహా ఎవరి మొబ్కెల్ ఫోన్ ను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. ఎవరైనా మొబ్కెల్ ఫోన్లు తీసుకువస్తే వాటిని పరీక్షా కేంద్రాల ప్రధాన గేటువద్దే వాటిని సేకరించి భద్రపర్చి పరీక్ష అనంతరం వాటిని తిరిగి అప్పగించాలి. పరీక్షలు జరిగే సమయంలో వివిధ సోషల్ మీడియా సహా ఇతర ప్రసార మాధ్యమాల్లో పేపరు లీకు వంటి వదంతులు లేదా ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎక్కడైనా అలాంటివి వ్యాప్తి జరిగితే వెంటనే విచారణ చేసి తగిన స్పష్టత ఇవ్వాలి. నకిలీ వార్తలు ప్రసారం చేసినట్టు తేలితే అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**విద్యార్థులకిచ్చే సందేశం ఏమిటి?** పరీక్షలు రాస్తున్న విద్యార్థులు గమనించాల్సిన అత్యంత ముఖ్యమైన విషయాలు గమనించాల్సిన అవసరముంది. పాఠశాలలో ఇదివరకు ఎలాగ పరీక్షలు రాశారో పబ్లిక్ పరీక్షలు అంతే అని గమనించాలి. రాసే ప్రదేశం మాత్రమే మారుతుంది. ఏ సబ్జెక్టు గుర్చి భయపడాల్సిన పని లేదు. ఇంతవరకు ఏమి నేర్చుకున్నారో అవే ప్రశ్నలుగా వస్తాయని మాత్రం మరచిపోవద్దు. కాబట్టి భయం అనేది వుండకూడదు. చేతిరాత బాగా ఉండాలి. అది తెలుగు, హిందీ, ఇంగ్లీష్, కన్నడ ఏ సబ్జెక్టైనా అందమైన చేతిరాత తలరాతను మారుస్తుంది. పరీక్ష హాల్లో 3గంటల 15 నిమిషాలు ఉంటారు. 15 నిమిషాలు సంతకాలు, హాల్టికెట్ల పరిశీలన ఇవన్నీ పూర్తయితే 3 గంటలపాటు పరీక్ష రాస్తారు. ఆ మూడు గంటలపాటు ఎటువంటి వత్తిడి, ఆందోళన పడకుండా ఏ ఇతర విషయాల మీద విద్యార్థులు ధ్యాస పెట్టకుండా ఉంటే నూటికి నూరు మార్కులు సంపాదించవచ్చు. పరీక్షల సందర్భంలో మొబ్కెల్ చూడకుండా సమయం వృధా చేయకపోతే విజయం సొంతమవుతుంది.పరీక్షల్లో సాధారణంగా విద్యార్థులు చేసే ఐదు తప్పులు అక్షర దోషాలు రాయడం, కొట్టివేతలు రాయడం, గణితం, సైన్సులలో ఫార్ములాలు తప్పు రాయడం,ప్రశ్నలకు రిలేటెడ్ గా జవాబు రాయకపోవడంగుర్తొచ్చినదే జవాబుగా రాయడం,క్వశ్చన్ నెంబర్ సరిగ్గా వేయకపోవడం, వేయకుండా జవాబు రాయడం వంటి ఐదు తప్పులు చేయకపోతే విద్యార్థులు పరీక్షలు బాగా రాస్తారు.ఇవి సాధారణంగా పిల్లలు చేసే తప్పులు. వీటిని అధిగమించాలి. అధిగమిస్తే నూటికి నూరు మార్కులు సాధ్యం.

## రాయలసీమ విశ్వవిద్యాలయము లో అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారి పై సిఐడి విచారణ ను తక్షణమే చేపట్టాలి



కర్నూలు పల్లె వెలుగు . .రాయలసీమ యూనివర్శిటీ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారి పై సిఐడి విచారణ ను వేగవంతం చేయాలని కోరుతూ శనివారం జిల్లాకు విచ్చేసిన జిల్లా స్పెషల్ ఆఫీసర్ రోడ్లు భవనాల శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాంతి లాల్ దండే కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ యస్.విజయ భాస్కర్, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కన్వినర్ రాఘవేంద్ర లు మాట్లాడుతూ కొన్నేళ్లుగా వర్శిటీ నందు ఉన్నత పదవులు పొంది ధనార్జనే ధ్యేయంగా పరిపాలన కొనసాగించి కొన్ని కీలక ఆర్థిక పరమైన అంశాలకు సంబందించి వొచర్స్, ఫర్నిచర్ మిస్సింగ్, కీలక ఫైళ్ల దొంగతనాలు ఇతర అంశాలకు సంబందించి సి ఐ డి కేసులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పెండింగ్ కేసులపై దృష్టి సారించి విచారణ చేపట్టి వర్సిటీ లో అక్రమాలకు పాల్పడిన ఆ మాజీ అధికారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని,పెండింగ్ లో ఉన్న కేసులను వెంటనే పూర్తి చేసి యూనివర్సిటీ లో పాలనను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గ్రామాలలో స్వచ్ఛఆంధ్రా-స్వచ్ఛదివాస్



కొత్తపల్లి: పల్లె వెలుగు మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం స్వఛ్ ఆంధ్రా-స్వఛదీవాస్ కార్యక్రమం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి అవగాహన ర్యాలీలు, పరిసరాల పరిశుభ్రత స్వయంగా చేశారు. దుద్యాల గ్రామంలో ప్రత్యేకాధికారి చింతమాణి, ఎంపీడీఓ మేరి, సర్పంచు శోభలతలు, పశువైద్యాధికారి అశోక్ కుమార్, కొత్తపల్లిలో తహసీల్దార్ ఉమారాణి, సర్పంచు లక్ష్మీదేవి, శివపురంలో ఏపీఎం పుల్లయ్య, సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, ఎర్రమఠంలో ఇన్చార్జ్ ఈ ఓఆర్డీ పార్థసారథి, సర్పంచు బాల ఎల్లయ్య, వీరాపురంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ, సర్పంచు సరస్వతి, గువ్వలకుంట్లలో పంచాయతీ కార్యదర్శి చాందిని, సర్పంచు మశమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జూబేర్, సిచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ప్రజలతో కలసి పారిశుధ్యంపై అవగాహన ర్యాలీలు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంచేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనమందరం ఆరోగ్యంగా ఉంటామని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

**స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**



బనగానపల్లి మార్చి 15పల్లె వెలుగు మనం నివసించే చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే మన గ్రామము,వీధి, రాష్ట్రము పరిశుభ్రంగా ఉంచబడతాయని, పరిసరాలను పరిశుభ్రపరచడంలో ప్రతి ఒక్కరు స్వఛరేదంగా పాల్గొనాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. స్వరా?ంధ్ర స్వఛ్ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం బనగానపల్లె పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన అధికారులతో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు ర్యాలీగా నడుచుకుంటూ వెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీలో డివిజన్ స్థాయి,మండల స్థాయి,గ్రామస్థాయి అన్ని శాఖల అధికారులు, డ్వాక్రా మహిళలు పాఠశాలవిద్యార్థిని, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవహారం చేసిన వారితో పెట్రోలు బంకు సర్కిల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆయన. చెత్తను పరిశుభ్రపరచడంలో పాల్గొన్నారు.

## గవర్నర్ ను కలిసిన డాక్టర్ సునీతారెడ్డి

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య జరిగి శనివారం (మార్చి 15) నాటికి సరిగ్గా ఆరేళ్లు అవుతోంది. ఈ కేసు దర్యాప్తు సీబీఐ నిర్వహిస్తోంది. ఈ కేసు నిందితుల్లో ఒకరు మినగా మిగిలిన అందరూ బెయిల్పై బయటే ఉన్నారు. ఈ కేసులో నిందితులు ఎవరికీ ఇంత వరకు శిక్ష పడలేదు. ఈ కేసులో దోషులకు శిక్ష పడాలని దివంగత వివేకా కుమార్తె డాక్టర్ సునీత న్యాయపోరాటం చేస్తూనే ఉంది. తాజాగా ఈ కేసు విషయంపై సునీతా రెడ్డి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ను కలిశారు. శనివారం సాయంత్రం ఆమె విజయవాడలో రాజ్భవన్కు వెళ్లి గవర్నర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో తన తండ్రి హత్య కేసుపై గవర్నర్కు సునీత ఫిర్యాదు చేశారు. తన తండ్రిని అతి కిరాతకంగా హత్య చేశారని, ఈ కేసులో తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేసు దర్యాప్తు వేగవంతం చేసేలా చూడాలని గవర్నర్ను కోరారు.

## గడివేములలో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివాస్ కార్యక్రమం..



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం హెడ్ క్వార్టర్ నందు స్వఛ్ఆంధ్ర స్వఛ్దివస్ లో కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గడివేముల ఎంపీడీవో కార్యాలయం నుండి అధికారులకు, స్వఛ్ఆంధ్ర దివస్ అనే బ్యానర్లతో ర్యాలీగా నిర్వహించి రోడ్డుఇ రిపక్కల అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేస్తూ పరిశుభ్రత పై ప్రజలకు సూచనలు జారీ చేశారు, గ్రామ టిడిపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, గడివేముల సర్పంచ్ రవణమ్మ,ఆధ్వర్యంలో, అధికారులు ఉద్యోగులందరిచేత స్వఛ్ ఆంధ్ర . మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వఛమైన వాతావరణం, ఇంటిదగ్గర, పనిచేసే చోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర? ఆంధ్రగా, స్వఛ్ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వఛ్ ఆంధ్ర %--% స్వఛ్ దివాస్ లో భాగంగ ప్రభుత్వ కార్యాలయం ప్రాంతాన్ని గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నా, తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం మహిళలకు చెత్త వేసే డబ్బాలనుపంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహించేందుకు తగిన శ్రద్ధ చూపాలన్నారు. నెల కొకటి చొప్పున 12మాసాలకు 12 థీమ్లతో ఈ కార్యక్రమ నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈఓర్డి మహిధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంకన్న, ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ ఎపిఒ వెంకటరమణ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఏపిఎం, నాగరాజు, మహిళా సంఘాల మహిళలు స్వఛ్ భారత్ లో పనిచేసే కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగినది,

## పరిశాల పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత




జూపాడుబంగ్లా మార్చి 15 పల్లె వెలుగు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రం పాటించాలని ఏపిఎం అంబమ్మ అన్నారు. మండల పరిధిలోని మండ్లేము గ్రామాల్లో స్వఛ్ ఆంధ్ర స్వఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వేఛ్ ఆంధ్ర స్వేఛ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీఎం అంబమ్మ తెలిపారు. వెలుగు సిబ్బంది పొదుపు మహిళల ఆధ్వర్యంలో స్వఛ్ఆంధ్ర స్వఛ్ దివస్ పై ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. పరిసరాలు పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పరిశుద్ధ సిబ్బందికి అందజేయాలని వివరించారు. షాపు యజమానులకు సింగల్ యాజ్ ప్లాస్టిక్ నిషేధించడంపై నోటీసులు జారీ చేసిన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పంచాయతీ కార్యదర్శి సందీప్ ఏ ఎన్ ఏ ఎన్ ఎం ఆశ మహిళా పోలీస్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలి...

## "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ ర్యాలీ"

**రుద్రవరం ప్రతినిధి మార్చి 15 పల్లె వెలుగు** శనివారం రుద్రవరం మండల కేంద్రంలో నిర్వహించిన "స్వఛ్ఛాఆంధ్ర – స్వఛ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నుండి అమ్మవారిశాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అమ్మవారిశాల కూడలి లో మన హారంగా ఎర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందరరేగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించుకుని, పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని, అందరి భాగస్వామ్యం, సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఇళ్లను శుభ్రంగా ఉంచుకుని చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బండిలో వేయాలని, ఇంటిలోని తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. అన్నం తినడానికి ముందు చేతులను పరిశుభ్రంగా కడగాలని ప్రజలకు సూచించారు. ఈ సందరరేగా మండల స్పెషల్ అధికారి నాగరాజు మరియు ఎంపీడీవో బాగ్య లక్ష్మీ దుకాణాల వద్ద తనిఖీలు చేసి దుకాణాలలో ప్లాస్టిక్ బ్యాగుల వాడకం నిలిపివేయాలని దుకాణాల యజమానులకు సూచించారు. ప్రజలు దుకాణాలకు ఇంటి వద్దనుండి సంచులు తీసుకొని వెళ్లాలని ఈ విధంగా చేస్తే ప్లాస్టిక్ వాడకం తగ్గించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వెలుగు సిసి జైపాల్, గ్రామ నాయకులు పోలా గురుమూర్తి, అల్లడి శేఖర్, కోమ్మలపాటి రాజారావు, బైరి బ్రహ్మం, డ్వాక్రా మహిళలు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంకు ఘన స్వాగతం పలికిన జిల్లాకలెక్టర్ ఎస్పీ మంత్రులు శాసనసభ్యులు





**తణుకు: చీప్ బ్యూరో మార్చి 15,పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు కు పశ్చిమగోదావరి జిల్లా తణుకులో ఘన స్వాగతం శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు యస్ యంవియం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన హేలిఫ్యాడ్ నందు ఉదయం 9:00 గంటలకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనస్వాగతం పలికిన వారిలో జిల్లా ఇన్చార్చి, రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పురపాలక పరిపాలన మరియు పట్టణ అభివ ృద్ధి శాఖ మాత్యులు పొంగూరు నారాయణ, ఏపి స్వఛ్ఛాఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జిల్లా పరిషత్తు చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీామ్ అస్మి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాక ృష?,పులపర్తి రామాంజనేయులు, పితాని. సత్యనారాయణ, బొల్లినేని శ్రీనివాస్,మద్దిపాటి వెంకటరాజు, బొమ్మిడి నాయకర్, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, రాష్ట్ర ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, మాజీ పార్లమెంటు సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, మాజీ శాసన సభ్యులు ముళ్ళపూడి వెంకటక ృషా?రావు, జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి, తదితరులు వున్నారు.





## స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**అభివ ృద్ధి-సంక్షేమం-సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం**

**గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు, పరదాలు కట్టుకుని తిరిగారు**

**సుస్థిరమైన ప్రభుత్వంతోనే వేగవంతమైన అభివ ృద్ధి సాధ్యమవుతుంది**

**కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయంతో రాష్ట్రాన్ని వేగంగా అభివ ృద్ధి చేస్తాం**

**తణుకులో స్వరా?ంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు**

**ఎన్టీఆర్ పార్కులో మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేసిన ముఖ్యమంత్రి**

**తణుకు, చీప్ బ్యూరో మార్చి 15: పల్లె వెలుగు** స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పర్యావరణ పరిరక్షణకు అందరూ క ృషి చేయాలి. ఇళ్లతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రార్థనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రూ. 10 లక్షల కోట్ల అప్పుభారం ప్రజలపై మోపారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని, ప్రజల సహకారంతో ఏపీని అభివ ృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో స్వరా?ంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు.

**ఇది ప్రజా ప్రభుత్వం :** 1978, మార్చి 15వ తేదీ ... 45 ఏళ్ల క్రితం ఇదే రోజు నేను మొదటి సారి అసెంబ్లీలో అడుగుపెట్టాను. ఈ రాష్ట్రంలో ఎవరికీ దక్కని అసాధారణ గౌరవం నాకు దక్కింది. తెలుగు ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం. పాలనలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ, బీజేపీ, జనసేన కలయికను ప్రజలు ఆశీర్వదించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం అభివ ృద్ధి బాట పట్టింది. స్వరా?ంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం తీసుకొచ్చాం. గత పాలకులు ఏనాడైనా ప్రజల్లో తిరిగారా ? పరదాలు కట్టుకుని తిరిగారు. గాల్లో వస్తుంటే నేలపై చెట్లు నరికించారు. ప్రజలు స్వేఛగా మాట్లాడే పరిస్థితులు లేకుండా చేశారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి రూ. 10 కోట్ల అప్పులు ప్రజలపై మోపారు. అసలు , వడ్డీ కడుతున్నాం. గత పాలకులు చెత్తపైనా పన్ను వేశారు. మీ పట్టాదారు పుస్తకాలపై వారి బొమ్మలు వేశారు. రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి లక్షల భూములు కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రైవేటు భూములు 22 ఏ కింద పెట్టేశారు. తప్పులు చేసి కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తున్నారు. స్థిరమైన ప్రభుత్వంతోనే సుస్థిరమైన అభివ ృద్ధి సాధ్యమవుతుంది. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్ని రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ.4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్మైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం. మే నెల నుంచి ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికి తల్లికి వందనం అందిస్తున్నాం. ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నాం. రైతు భరోసా కింద రూ. 20 వేలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం. గత ఐదేళ్లలో ఎక్కడ చూసినా గుంతలే. నూటికి 85 శాతం రోడ్లలో గుంతలు లేకుండా చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే. గతంలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా నేను చేసిన పనుల వల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. గత ఐదేళ్లూ అభివ ృద్ధి అన్న మాట లేకపోవడంతో దక్షణ భారతదేశంలో తక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఏపీ నిలిచింది.

**స్వచ్ఛాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలి** గత పాలకుడు ఐదేళ్లలో కనీసం మట్టి కూడా తీయలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమం చేయాలి. తణుకులో కూరగాయల మార్కెట్ చూశాను. మిగిలిన కూరగాయలు అక్కడే ఉంచడంతో కుళ్లి పోయి పరిసరాలు కలుషితం అవుతున్నాయి. వేస్ట్ టూ ఎనర్జీ





కింద కంపోస్ట్ తయారు చేసే టెక్నాలజీ వచ్చింది. రోజుకు ఒక టన్ను చెత్త వేస్తే కంపోస్టు తయారవుతుంది. నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. సమాజం కోసం పనిచేయండి. మన ఆరోగ్యం కాపాడే మున్సిపల్ కార్మికులను నా పక్కన కూర్చోబెట్టుకున్నాను. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. మన్సిపల్ కార్మికులను ఆదుకునే బాధ్యత మేము తీసుకుంటాము. ఇంట్లో చెత్త బయట వేసి పరిసరాలు కలుషితం చేయొద్దు. పొడి చెత్త, తడి చెత్త రెంటినీ వేరు చేస్తే ఎంతో ఉపయోగపడతాయి. గుర్రపు డెక్క నుంచి కూడా బ్యాగులు, ఎరువులు తయారు చేసే పరిస్థితికి వచ్చాం. బ్యాగులు కూడా తయారుచేస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కార్యక్రమంపై ప్రజల్లో మరింత చైతన్యం కలిగించేందుకు ముందుకొచ్చిన వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్లాస్టిక్ పెను భూతం. ప్రక ృతిని నాశనం చేస్తోంది. ప్లాస్టిక్ తినడంతో శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్లు వస్తున్నాయి. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టింది. కానీ వారు పండించే పంటకు రసాయన ఎరువులు కొట్టడంతో అవి తింటున్న ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. నేడు ప్రతి రోజూ పంజాబ్ నుంచి ఢిల్లీకి క్యాన్సర్ రోగులతో ఒక ట్రైన్ వస్తోందంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు. మా అత్తగారు క్యాన్సర్ తో చనిపోయారు. ఆవిడ పేరుతో బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిని నెలకొల్పి వైద్య సేవలు అందిస్తున్నాము. క్యాన్సర్ నివారణపై ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు నోరి దత్తాత్రేయుణి? సలహాదారుగా నియమించాం.

## ఈనెల 19 న ద్విచక్ర వాహన ల బహిరంగ వేలం పాట : ఎస్సై ముహమ్మద్ గౌస్



**గార్లదిన్నె (అనంతపురం జిల్లా )మార్చ్ 15 పల్లె వెలుగు** గర్లేదిన్న పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుపడ్డ 23 ద్విచక్ర వాహనాలకు వేలం ఈ నెల 19 న పాట నిర్వహిస్తున్నట్లు యస్. ఐ. మొహమ్మద్ గౌస్ తెలియజేసారు.ముందస్తు గా వేలం పాట లో పాల్గొనేవారు రూ 500 డిపాజిట్ చేయాలని సూచించరారు.మరిన్ని వివరాలకు స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదిచలన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం మానవ మనుగడకు సోపానం:

### ఈవో అశ్విని కుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీవో




**శిరివెళ్ల:- పల్లె వెలుగు** ప్లాస్టిక్ రహిత సమాజం మానవ మనుగడకు సోపానమని శిరివెళ మేజర్ పంచాయితీ ఈవో అశ్విని కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని ప్రధారహదారిపై స్వరా?ంధ్ర స్వఛ్ఛాఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ సి శివ మల్లేశ్వరప్ప, సి హెచ్ ఓ రామ మోహన్ రెడ్డి ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. కాలుష్య రహిత సమాజం కోసం ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు విస్మరించాలని. ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వంటి జబ్బులు వ్యాపించడమే కాకుండా వ్యర్థాలు మట్టిలో కరిగిపోయేందుకు వందల సంవత్సరాల సమయం పడుతుందని వాటి ద్వారా సంభవించిన కాలుష్యం మనిషికి ప్రమాదకరంగా పొంచి ఉందని ఎంపీడీవో అన్నారు.పలు రకాల దుకాణాలు వ్యాపార కేంద్రాల వారు ప్లాస్టిక్ వాడకాన్ని విస్మరించి క్లాత్ మరియు పేపర్ వంటి బ్యాగులను ఉపయోగించాలని ఎంపీడీఓ ఆదేశించారు. గ్రామపంచాయతీ ఆఫీస్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు పెద్ద పెద్ద బ్యానర్లు స్పీకర్ల ద్వారా ప్లాస్టిక్ వల్ల అనర్ధాలను వివరిస్తూ వాడకాన్ని విస్మరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఎయి సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర, ఉప సర్పంచ్ ఇంతియాజ్ గ్రామ పంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శిరివెళ్ళలో స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్ర



**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం స్వర? ఆంధ్ర స్వఛ్ఛా ఆంధ్ర కార్యక్రమానికి ప్రతి నెల మూడో శనివారం నిర్వహించాలని నిర?యించిన సంగతి మన అందరికీ తెలిసిందే అందులో భాగంగా ఈరోజు మండల కేంద్రమైన శిరివెళ్ళలో పంచాయతీ సెక్రెటరీ అశ్విని కుమార్ అధ్వర్యంలో స్వరా?ంధ్ర స్వఛ్ఛా ఆంధ్ర కార్యక్రమానికి చేపట్టి స్వఛ్ఛాశిరివెళ్ళ ను తయారు చేయాలని వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రత ఎంతో ముఖ్యమని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని దీనివల్ల ప్రాణాంతక క్యాన్సర్ లాంటి ఎన్నో వ్యాధులకు దూరం అవుతామని జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ బాషా పిలుపునిచ్చారు. పరిశుభ్రత పాటించడం అనేది ప్రతి ఒక్కరూ పాటిస్తే స్వఛ్ఛా శిరివెళ్ళ సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ముల్లా అన్వర్ బాషా, యూనుస్,సర్పంచ్ లక్కాకుల సాలమ్మ,చంద్ర , ఉప సర్పంచ్ ఇంతియాజ్ ఎంపీడీవో ,పంచాయతీ సెక్రెటరీ ఆశా వర్కర్లు పంచాయతీ శానిటరీ సిబ్బంది సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పాఠశాల లో మంత్రి వర్యులు సత్యకుమర్యాదవ్



**బత్తలపల్లి (ధర్మవరం) సత్య సాయి జిల్లా మార్చి 15 పల్లె వెలుగు** మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ బత్తలపల్లి లోని బీ.సీ. గర్ల్స్ హాస్టల్ ను శనివారం ప్రారంభించారు. అనంతరం మన విద్యార్థులతో ముచ్చటిస్తూ బాలికలను "మీ ఎమ్మెల్యే ఎవరు?" అని ప్రశించారు.దానికి విద్యార్థినిలు సత్య కుమార్ యాదవ్ అంటూ బదులిచ్చారు."నేను కూడా ప్రభుత్వం పాఠశాలల చదివినను. "మీరు కూడా బాగా చదివి బాగా ఎదగాలని మంత్రివర్యులు పిల్లలకు సూచించారు.

## ప్లాస్టిక్ ను అరికడదాం .. పకృతిని రక్షిద్దాం.... ఎంపీడీవో గోపికృష్ణ

**జూపాడుబంగ్లా మార్చి 15 పల్లె వెలుగు** ప్లాస్టిక్ ను అరికడదాం పక ృతి రక్షిద్దాం పెరుగుతున్న భూతాపం, కాలుష్యం పరివరాన్ని పెంచి కాపాడుకుందాం అని ఎంపీడీవో డి. గోపిక ృష? పేర్కొన్నారు. ఈ సందరరేగా ఎంపీడీవో గోపిక ృష? మాట్లాడుతూ ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ ను నిషేధిద్దాం ప్లాస్టిక్ వస్తువులను పునర్ వినియోగించి పరివరాన్ని కాపాడుదాం అనే నినాదాలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. వ్యాపారులతో పాటు వినియోగదారులు కూడా దీనిపై తగిన అవగాహన ఏర్పరచుకొని వాటికి బదులు గుడ్డ,నారా సంచులను వినియోగించుకోవాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వలన జీవరాసులు మనుగడకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు భూగరాజలాలు కలుషితమవుతాయని మరోపక్క పర్యావరణం నాశనం అవుతుందన్నారు. దీనివలన భావితరాలకు కలుషిత ఆహారం నీరు గాలి అందునున్నాయని వాటితో వారు పిన్నవయసులోనే అనేక వ్యాధులకు గురికావాల్సి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి వ్యాపారులతో పాటు ప్రజలు కూడా సింగల్ యూజ్ ప్లాస్టిక్ కు స్వస్తి పలికి రాబోవు ప్రళయానికి అడ్డుకట్ట వేయాలని ఆయన పిలుపునిచ్చారు. జూపాడుబంగ్లా గ్రామపంచాయతీ పరిధిలో షాప్ యజమానులకు 'సింగల్ యూజ్ ప్లాస్టిక్' కు వస్తువులు అమ్మటం మరియు నిషేదించడంపై నోటీసులు జారీ చేసి వాటిని నిషేధించంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆర్ డబ్ల్యు ఎస్ నాగేంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శి తిప్పన్నా, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యలకు ప్రత్యామ్నాయం సిద్ధం చేసుకోవాలి






**-తాగునీటి ఎద్దడి లేకుండా నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారన్న మంత్రి**

**-జలజీవన్ మిషన్ పథకం అమలులో గత ప్రభుత్వం అలసత్వం**

**-నీటి ఎద్దడిపై అధికారులు త్వరితగతిన స్పందించండి**

**నంద్యాల ప్రతినిధి. మార్చి 15.పల్లె వెలుగు** వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష'మైన నివారణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వేసవి తీవ్రత ద ృష్ట్యా రూరల్, అర్బన్ ప్రాంతాల్లో సరఫరా చేయాల్సిన త్రాగునీటి సరఫరాపై ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య, జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి ఎద్దడిని నివారించడానికి, నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటానికి ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి కారణంగా ప్రస్తుతం భూగర ్జలాలు వేగంగా తగ్గిపోతున్న క్రమంలో వచ్చే వర్షాకాలం సీజన్ వరకు ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. తాగునీటి ఎద్దడిపై స్థానికంగా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేలకు ద ృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు.తాగునీటి సమస్యలకు ప్రత్యామ్నాయం సిద్ధం చేసుకోవాలిలిరేపు రాబోయే కాలంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా అధికారులు చూడాలన్నారు. వేసవిలో ఒక్కోసారి సడన్ గా భూగర ్జలాలు తగ్గిపోవడం, బోర్లు పనిచేయకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని, అందుకు ముందుగానే ప్రత్యామ్నయం చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుదన్నారు. అలా ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తే ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఒక రెండు రోజుల్లో పరిష్కరించవచ్చన్నారు. నీటి ఎద్దడి వంటి సమస్యలు తలెత్తినప్పుడు ఉద్యోగుల అశ్రద్ధ అలసత్వం వహిస్తే, ప్రజలు ఇబ్బంది పడితే అంతిమంగా అది ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణం అవుతుందన్నారు.తాగునీటి ఎద్దడి లేకుండా నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి భరోసాలితాగునీటికి సంబంధించి ఏ సమస్య ఉన్న తమ ద ృష్టికి తీసుకురావాలని, నిధుల విషయం ఆలోచించవద్దని ఈ విషయంలో ముఖ్యమంత్రి సైతం భరోసా ఇచ్చారన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలపై కలెక్టర్, శాసనసభ్యులు ద ృష్టికి తీసుకువస్తే తగిన నిధులు కేటాయించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.జలజీవన్ మిషన్ పథకం అమలులో గత ప్రభుత్వం అలసత్వంలి గత ప్రభుత్వం జల జీవన్ మిషన్ పథకంలో చూపిన అశ్రద్ధ వల్ల నేడు చాలా గ్రామాల్లో వాటర్ ట్యాంకులు కడితే పైప్ లైన్లు లేని పరిస్థితి.. పైప్ లైన్లు నిర్మించిన చోట వాటర్ ట్యాంకులు కట్టని పరిస్థితి.. కొన్ని చోట్ల అయితే కనీసం నీటి వనరులు కూడా లేకుండా నిర్మాణాలు చేపట్టిన పరిస్థితి నెలకొందన్నారు.నీటి ఎద్దడి పై అధికారులు త్వరితగతిన స్పందించాలిలిఏ ప్రభుత్వ అధికారంలో ఉన్న ప్రభుత్వ నిధులు వ ృధా కాకూడదన్నారు. గ్రామాలలో స్థానికంగా ఉన్న క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎమ్మెల్యేలు నివేదిక అందిస్తే అందుకు అనుగుణంగా అవసరమైన చోట్ల నిధులు కేటాయించి ఆయా సమస్యలను పరిష్కరిద్దామన్నారు. జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ నీటి ఎద్దడి ఉందని మీడియాలో రావడం కంటే ముందే అధికారులు స్పందించాలన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను క్షేత్రస్థాయి అధికారులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ద ృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి ఆయా సమస్యలను పరిష్కరిద్దామన్నారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ 489 గ్రామపంచాయతీలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని చక్కటి ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రతి రిజర్వాయర్లో నిల్వలో ఉన్న నీటి లభ్యతను బట్టి పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులతో ప్రణాళిక సిద్దం చేసుకొని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపుకోవాలన్నారు. 2.5 లక్షల ఎకరాలకు రైతులకు సాగునీటిని అందించే క్రమంలో నీటి కొరత లేకుండా వారబంధి పద్ధతిలో నీతిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లో దాదాపు 25 అడుగుల లోతులో భూగర ్జలాలు ఇంకిపోయాయని నీటి వనరులను అన్వేషించి తాత్కాలిక నీటి సరఫరాపై ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి నంద్యాల జిల్లాకు రావలసిన జిల్లా పరిషత్ నిధులను కోటి రూపాయల నిధులను మంజూరు చేస్తే అత్యవసర గ్రామాల్లో నీటి సరఫరాకు వినియోగించే అవకాశం ఉంటుందన్నారు.జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా తీవ్రమైన నీటి ఎద్దడి ఉంటే అందుకు తగ్గ ప్రతిపాదనలు సంబంధిత ఇంజనీర్ల నుండి ప్రతిపాదనలు వచ్చినట్లయితే జిల్లా పరిషత్ నిధుల నుంచి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ డోన్ ప్రాంతంలో అధిక శాతం వర్షాధార మీద ఆధారపడి ఉంటుందని....వీటిని ద ృష్టిలో ఉంచుకొని ప్యాపిలి మండంలో బోర్ వెల్స్ కూడా వేయడం జరిగిందన్నారు. వేసవి ద ృష్ట్యా ఏ మండలాల్లో కూడా త్రాగు నీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఎన్హెచ్ 340బి రహదారి వేయడం వల్ల పైప్ లైన్ కూడా డ్యామేజ్ అయ్యిందని వెంటనే వాటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ సుగాలిమెట్ట మోడల్ స్కూల్ లో త్రాగునీటి సమస్య చాలా ఇబ్బందిగా ఉందని వాటిని పరిష్కరించాలన్నారు. తోగరుచేడులో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు పడిపోయే స్థితిలో ఉందని దానిని పునరుద్ధరించాలని కోరారు. అదే విధంగా తమ్మరాజుపల్లె, నెరవాడ, ఉండుట్ల, ఎల్.కె. తాండా గ్రామాల్లో త్రాగు నీటి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. పాణ్యం మండలం ఉర్దూ పాఠశాలలో నీటి సమస్య ఉందని, అదే విధంగా గడివేముల మండలంలో పెసరవాయి, చింతనూరు నీటి లభ్యత ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా బూజునూరు గ్రామంలో పైప్ లైన్ డ్యామేజ్ అయ్యిందని వెంటనే వాటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ట్యాంకుల్లో వంద శాతం నీరు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత నందికొట్కూరు మున్సిపాలిటీకి సుమారుగా 30 లక్షల రూపాయలకు త్రాగు నీటి కోసం ఇవ్వడం జరిగిందన్నారు. ఎర్రగూడూరు మండల పరిధిలో త్రాగునీరు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# టాటా మ్యాక్స్ , బైకు ఢీ

## - ఇద్దరికీ గాయాలు ఒకరి పరిస్థితి విషమం
## - మెరుగైన వైద్యం కోసం కర్నూల్ కు తరలింపు





**కొత్తపల్లి పల్లె వెలుగు** టాటా మ్యాక్సీ బైకు ఎదురెదురుగా ఢీ కొన్న ఘటన కొత్తపల్లి మండలంలో చోటుచేసుకుంది వీరిలో ఇద్దరికీ గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నది వివరాల్లోకి వెళితే మండలంలోని ఎర్ర మఠం గ్రామానికి చెందిన జొల్లు బాల లక్ష్మయ్య , భార్య సరస్వతిని బైకు పై ఎక్కించుకొని సంగమేశ్వర నుండి వస్తుండగా పాత మాడుగుల కపిలేశ్వరం గ్రామాల మధ్యలో ఉన్న ధనుషాల లింగమయ్య సమీపంలోని మలుపు వద్ద ఎదురుగా వస్తున్న టాటా మ్యాక్సీ , బైకు ఢీ కొన్నాయి వీరిలో బైక్ పై ఉన్న జొల్లు బాల లక్ష్మయ్య అతని భార్య సరస్వతికి గాయాలయ్యాయి. ప్రమాదం గమనించిన చుట్టుపక్కల వారు 108 కు సమాచారం తెలుపగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించగా జొల్లు బాల లక్ష్మయ్యకు తలకు బలమైన రక్త గాయాలు అయ్యాయి. దీంతో బాల లక్ష్మయ్య ను మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల చేత స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ ప్రతీజ్ఞ





**రుద్రవరం ప్రతినిధి మార్చి 15 పల్లె వెలుగు** ప్రభుత్వ%శీ% పిలుపు మేరకు ప్రతి మూడవ శనివారం "స్వర? ఆంధ్ర %-- % స్వఛ ె ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందరరేగా విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణమంతా శుభ్రం చేశారు. ఎందరో మహానుభావులు యొక్క సూర్తి పొంది స్టాఫ్, పిల్లలు ఈ ఉద్యమంలో పాల్గొని చీపుర్లు పట్టి శుభ్రత కార్యక్రమానికి స్వఛరేదంగా ముందుకు వచ్చారు. పాఠశాల ఆవరణంలో ఉన్న మొక్కలకి నీరు పోశారు. సైన్స్ టీచర్ చవాన్, మరియు తెలుగు టీచర్ రమణ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్టంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో మూడవ శనివారం "స్వఛతే" కోసం అంకితం చేశారు అని అన్నారు. ముఖ్యంగా పరిశు భ్రత గురించి అందరికీ అవగాహన చేశారు. అంతరం అందరిచేత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, ఉపాధ్యాయ బ ృందం నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నాటు సారా మానేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం..



**జూపాడు బంగ్లా మార్చి 15పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నవోదయ కార్యక్రమాన్ని శనివారం మండల పరిధిలోని పారుమంచాల గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం అధ్యక్షతన ఎక్సైజ్ పోలీస్ శాఖ మరియు గ్రామ సెక్రెటరీ శాలు భాష నిర్వహించారు ఈ సందరరేగా గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయ సారా నిర్మూలన కార్యక్రమం ఎంతోమంది పేదల నాటు సారా త్రాగడం వల్ల అతి చిన్న వయసులోనే మరణాలు సంభవించి అనారోగ్యాల పాలో అవుతున్నారన్నారు. ఎక్సైజ్ పోలీసులు గ్రామానికి వచ్చి ప్రజలకు అవగాహన కల్పించ మంచి పరిణామం అని అందుకు గ్రామ ప్రజలు నాటు సారాకు దూరం ఉండి తమ ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు .అనంతరం ఎక్సైజ్ ఎస్సై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టవంతంగా నవోదయ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ఉన్న నాటు సారా తయారీదారులకు అమ్మకదారులకు రవాణా చేస్తున్న వారికి చట్ట ప్రకారం 8 సంవత్సరాలు జైలు శిక్ష మరియు ఐదు లక్షలు జరిమానా విధిస్తామని ఇప్పటికే నాటుసారా అమ్మకదారులపై రవాణా చేస్తున్న వారిపై పిడి యాక్టివ్ కేసులు నమోదు చేశామని, ఈ గ్రామంలో ఉన్న ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని నాటు సారాకు దూరంగా ఉండి తమ కుటుంబాలను కాపాడుకునేందుకు ఆరోగ్యవంతంగా జీవితం గడపాలని ఆయన సూచించారు .ప్రభుత్వం చేపట్టిన ఈ నవోదయ కార్యక్రమం ద్వారా గ్రామంలో నాటు సారా లేని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజల సహాయ సహకారాలు కూడా ఉండాలని అప్పుడే మన గ్రామం ఆదర్శ గ్రామముగా పేరు ఉంటుందని అన్నారు.అనంతరం నవోదయ కమిటీ ఎన్నుకోవడం జరిగినది. కమిటీ నెంబర్లుగా గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం,కె.సుధీర్ కుమార్,పంచాయతీ కార్యదర్శి శాలు భాష, ఎంపిటిసి సభ్యులు నీలమ్మ,ఎస్ హెచ్ జి వన్, నాగ శేషమ్మ,సావిత్రి, ఎస్ఎండీ జాఫర్ న్న, కర? మహిళా పోలీస్ మహేశ్వరి, డి మౌలా భాష,విఆర్ఓ, సభ్యులుగా ఉన్నారు .అనంతరం గోడ పోస్టర్ విడుదల చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం,




**ఆత్మకూరు మార్చి 15 పల్లె వెలుగు**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వఛ ెఆంధ్ర-స్వఛ ె దివస్' కార్యక్రమాన్ని అధికారులు శనివారం ఆత్మకూరు పట్టణం లో11వ వార్డు లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందరరేగా కో ఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, మాట్లాడుతూపట్టణంలో స్వఛ ె ఆంధ్ర - స్వఛ ె దివస్ కార్యక్రమాన్ని చేపట్టి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు, ముఖ్యంగా పట్టణంలో పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకుంటూ డ్రైనేజీ కాలువలు మంచినీటి పైపులైన్లు పట్టణ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ఆశయమని కొనియాడారు, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ ప్రజల ఆరోగ్య జాగ్రత్తలు కాపాడుకునే విధంగా పరిశుభ్రత పాటించాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ షఫీ ఉల్లా కూరగాయల వ్యాపారులు శాలి పైల్వాన్ కూరగాయల బాబు సచివాలయ సిబ్బంది పారిశు ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఈతకు వెళ్లి విద్యార్థులు మ ృతి

**పాములపాడు మార్చి 15 పల్లె వెలుగు :** పాములపాడు మండలం, గుండాలనట్టు గ్రామంలో విషాదం. స్కూల్ ముగించుకొని తెలుగు గంగ కాలువకు ఈతకు వెళ్లిన విద్యార్థి అమూల్య రాజు( 14) ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మ ృతి. గుండాల నట్టు స్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న ఆముల్య రాజు.. బాలుడు మ ృతితో తల్లడిల్లి పోతున్న తల్లిదండ్రులు...

# అహోబిలేశ్వరులను దర్శించుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 15 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం దిగువ అహోబిలం శ్రీ ప్రహ్లాదవరద స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఏపీ సీఎస్ విజయానంద్ కు ముద్రకర్త కిడాంబి వేణుగోపాలన్ పూర?కుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి అమ్మవార్లను దర్శించుకున్న తరువాత ఆలయంలోని రంగ మండపంలో వేద ఆశీర్వాదం చేసారు.అహోబిలం మఠం లో 46వ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రంగనాథ యతేంద్ర మహదేశికన్ వారిని దర్శించి మంత్రాక్షాతలు పొందారు. ఆయన వెంట నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గునియా, టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి డీఎస్పీకే ప్రమోద్, సిఐ మురళీధర్ రెడ్డి,ఎస్ఐ హరి ప్రసాద్ ఆళ్లగడ్డ తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డఆర్టీసీ బస్టాండులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 15 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు స్వఛ ె ఆంధ్ర కార్యక్రమాన్ని నంద్యాలఆర్టీసీ ఇన్చార్జి ఆర్ ఎం రజియా సుల్తానా పాల్గొన్నారు. శనివారం నాడు ఆర్ఎం ఆళ్లగడ్డ ఆర్టీసీ బస్టాండ్ లో ఆళ్లగడ్డ డిఎం తో కలిసి చెత్తాచెదారాన్ని ఆర్టీసీ కార్మికులతో కలిసి తొలగించారు. ఈ సందరరేగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనేదే సీఎంచంద్రబాబు నాయుడు ఆశయమన్నారు అనంతరం ఆర్ఎం రజియా సుల్తానా ఆర్టీసీ కార్మికుల చేత స్వఛ ె ప్రతిజ్ఞ చేయించారు.



# దొర్వి చెంచు లక్ష్మీ నరసింహస్వామి ధ్వజ, కలశ, నాగ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ





**రుద్రవరం ప్రతినిధి మార్చి 15 పల్లె వెలుగు** రుద్రవరం మండలంలో గల దొర్వి చెంచు లక్ష్మీ నరసింహస్వామి ధ్వజ, కలశ, నాగ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను శనివారం నాడు విడుదల చేసారు. ఏప్రిల్ 12 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్...




**పల్లె వెలుగు వెలుగోడు:** స్వఛ్ఛ్ ఆంధ్ర స్వఛ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని స్థానిక అరుగుల వద్ద మానవ హారంగా ఎర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించుకుని, పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని, అందరి భాగస్వామ్యం, సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఇళ్లను శుభ్రంగా ఉంచుకుని చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బండిలో వేయాలని, ఇంటిలోని తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. అన్నం తినడానికి ముందు చేతులను పరిశుభ్రంగా కడగాలని ప్రజలకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి గ్రామ సర్పంచ్ జైపాల్ పట్టణ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్ ఇంతియాజ్ పంచాయతీ కార్యదర్శులు,పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్కానింగ్ సెంటర్ ని ప్రారంభించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు,,

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి లో దూసుకుపోతుంది,,**
**జిల్లాను పారిశ్రామికంగా,ఇరిగేషన్ పరంగా అభివృద్ధి పరుస్తాం,,**
**స్కానింగ్ సెంటర్ ను నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలందించాలి,**





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి15** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు పట్టణంలో రివర్స్ కాలనీలో అధునాతనమైన సదుపాయాలతో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర స్కానింగ్ సెంటర్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు శనివారం అట్టహాసంగా ప్రారంభించారు.ప్రత్యేక పూజలు చేసి,ఎంపీ చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం స్కానింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో కర్నూలు జిల్లా ఏ మాత్రం అభివ ృద్ధికి నోచుకోలేదని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలలోపే అభివ ృద్ధి లో దూసుకుపోతుందని అన్నారు.ఎమ్మిగనూరులో కరువు,వలసలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా,ఇరిగేషన్ పరంగా అభివ ృద్ధి చేస్తామన్నారు.పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు కు శంకుస్థాపన చేసి 20 ఏళ్ల కలను సాకారం చేశామన్న ఎం.పి ఓర్వకల్లు లో 14 వేల కోట్లతో సెమి కండక్టర్ ఏర్పాటుకు చర్చలు జరుగుతున్నాయని,సెమి కండక్టర్ ఏర్పాటైతే జిల్లా వాసులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయాన్నారు.ఇక ఆర్డీఎస్,గుండ్రేవుల,వేదవతి ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాలో కరువు,వలసలను నివారిస్తామని తెలిపారు.ఈ స్కానింగ్ సెంటర్ లో సిటీ స్కాన్, అల్ట్రా సౌండ్,డిజిటల్ ఎక్స్రే,2డి ఈ సి హెచ్ ఓ,ఈసీజీ వంటివి ఎమ్మిగనూరులో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించి స్కానింగ్ సెంటర్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెన్నెల,మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, శేఖర్, మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్, బీరప్ప, నరసింహులు, ప్రజాశక్తి విలేకరు నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

## మహిళలను గౌరవిస్తే సమాజమే కాకుండా దేశం ఎంతో అభివృద్ధి చెందుతుంది.

**బేతంచెర్ల మార్చి 15 పల్లె వెలుగు** సమాజంలో మహిళలను గౌరవిస్తే సమాజమే కాకుండా దేశం ఎంతో అభివ ృద్ధి చెందుతుందని ఏపీ. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.శెబారాణి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని శనివారం నాడు సిఐటియు కార్యాలయము నందు, అంగన్వాడి మండల కార్యదర్శి ఎన్ కె నాగలక్ష్మి, ఎస్ గుల్జార్ బిల అధ్యక్షతన మహిళలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా వంటింటి కుందేలుగా అభివరి?ంచిన, గత పాలకులు,నాయకులు ఈనాడు మహిళలే సమాజానికి ఆదర్శమని అనడం గర్వకారణమని అన్నారు. అవనిలో సగం అమ్మ అని అంతేకాకుండా మానవ సమాజానికి పురుడు పోసే అమ్మే లేకపోతే,మానవ సమాజమే ఉండదని వారన్నారు. ఈనాడు రోడ్డుపైన మోటార్ సైకిల్ నడపడం నుండి ఆకాశంలో విమానం నడిపే స్థాయిలో మహిళ ఉందంటే గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రస్తుత పాలకులు కూడా మహిళల పట్ల వివక్ష చూపకుండా, మన దేశానికి మొదటి మహిళా గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉండడం దేశానికే గర్వకారణం అని వారన్నారు. గతంలో కూడా భారతదేశాని మహిళ ప్రధాని ఇందిరా గాంధీ పరిపాలించాలని గుర్తు చేసుకున్నారు. తన కుటుంబాన్ని,పిల్లలను చూసుకుంటూ,సమాజాన్ని కూడా చక్కబెట్టే గొప్ప స్వభావం గల ఆదర్శమూర్తి మహిళల అని అన్నారు. ప్రస్తుతం స్త్రీ జన్మ పట్ల వివక్ష చూపిస్తున్న ఈ సమాజం గర్భంలోనే భ్రూణ హత్యలు చేయించడం, మహిళలను బానిసలుగా చూస్తూ, హింసిస్తూ, వేధిస్తున్న,క్రూరమైన మానవ మ ృగాలను చట్టపరమైన చర్యలతో శిక్షించాలని అన్నారు. ప్రస్తుత మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలను మహిళా శక్తి పేరుతో రూపొందించిన యాప్ ను ఆవిష్కరించడం జరిగింది.అయితే అది ఎంతవరకు,ఏ విధంగా అమలులో ఉంటుందో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రోజురోజుకు మహిళలపై జరుగుతున్న దాడులు హింసలను అరికట్టాలంటే పాలకులు,మహిళల లక్ష్యం కొరకు కఠిన చట్టాలను రూపొందించాలని వారు కోరారు. ఎక్కువ శాతంస్కీం వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళల పట్ల, సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న ఈ పాలక ప్రభుత్వాలధోరణి మార్చుకొని, స్కీం వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా జీవోలు అమలు చేయడానికి,క ృషి చేయాలని వారు కోరారు. ఏ సమస్య లను అటు ప్రభుత్వమైనా ఇటు సమాజమైన పోరాడి సాధించుకునే శక్తి ఒక మహిళకే ఉందని అన్నారు. పాలక ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించాలని కోరారు.అనంతరం మహిళలు,స్కీం వర్కర్లు కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జ్యోతి, అంజలి, రాధమ్మ, అరుణ, రమాదేవి, లక్ష్మీదేవి, రాజేశ్వరి, ఐకెపి వర్కర్లు లక్ష్మీదేవి, విజయశాంతి, రమణమ్మ,సుబ్బలక్ష్మి, వరాలు, అనూష, సంతోష, రోజమ్మ, మల్లేశ్వరి, నాగమణి, నాగరత్నమ్మ, చిన్న సుబ్బలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.




## కృష్ణం పల్లె జమాల్ వల్లి ఉరుసు మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్





**దువ్వూరు పల్లె వెలుగు : ప్రతినిధి మార్చి 15** మండల పరిధిలోని క ృష?ం పల్లె గ్రామంలో వెలసి ఉన్న శ్రీ జమాల్వల్లి ఉరుసు మహోత్సవాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ ఉరుసు మహోత్సవాలలో భాగంగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దర్గాల సందర్శించి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టాను గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిల్లు శ్రీను,మండల నాయకులు కారపురెడ్డి సంజీవ రెడ్డి, దువ్వూరు టౌన్ అధ్యక్షులు పాపినేని రాంబాబు, ముస్లిం మైనారిటీ నాయకులు తాహీర్ హుస్సేన్, వడ్లని వెంకట రమణయ్య,పెంచికలపాటి వెంకట సుబ్బయ్య నాయుడు, రఫీ,నీలాపురం మాజీ ఎంపీటీసీ గోరంట్ల నరసింహులు,సుందర్ రావు,ఇతర మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగాస్వాములు కావాలి. సచివాలయ సిబ్బంది..



**గడివేములపల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వఛ్ఛ్ ఆంధ్ర-స్వఛ్ఛ్ దివస్' కార్యక్రమాన్ని గ్రామ సచివాలయ మరియు పొదుపు సంఘాల మహిళలు ఆధ్వర్యంలో శనివారం పెసరవాయి గ్రామ సచివాలయం నందు కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకుంటూ డ్రైనేజీ కాలువలు మంచినీటి పైపులైన్లు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ఆశయమని కొనియాడారు, సచివాలయ ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ ప్రజల ఆరోగ్య జాగ్రత్తలు కాపాడుకునే విధంగా పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యవంతమైన శరీరము,స్వఛ్ఛమైన వాతావరణం, పనిచేసే చోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర? ఆంధ్రగా,స్వఛ్ఛరేదంగా తీర్చుకుందాంఅంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం వెలేర్ అసిస్టెంట్ శ్రావణి,డిజిటల్ అసిస్టెంట్ మద్దిలేటి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సువర?,రైతు సేవా కేంద్రం ప్రతినిధి నాగార్జునరెడ్డి, రెవెన్యూ సర్వేర్ విలియం, పొదుపు సంఘాల ప్రతినిధులు, మహిళలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

## అటానమస్ కళాశాలకు కావలసిన అర్హతలు ఎక్కడ




**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 15** నిబంధనలకు విరుద్ధంగా కళాశాలకు అటానమస్ ఇవ్వడం యు జి సి అధికారులకు సిగ్గుచేటు... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఓన్ బిల్డింగ్ లేకుండా నడుస్తున్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు యు జి సి అధికారులు ఆ కళాశాలకు అటానమశివ్వడం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కినట్టేనని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ తెలియజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, ప్రొద్దుటూరు పట్టణంలోని గీతాశ్రమంలో నడుస్తున్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాల నడుపుతూ అదే విధంగా ఎటువంటి పార్కింగ్ ప్లేస్ కానీ ఎటువంటి ప్లేగ్రౌండ్ గానీ లేకుండా ఒక ఆశ్రమాన్ని కొన్ని సంవత్సరాలకు లీజుగా తీసుకొని వారిష్టానుసారంగా వ్యవహరిస్తూ పది సంవత్సరాల గడిచిపోయిన ఎటువంటి ఓన్ బిల్డింగ్ లేకుండా అదే ఆశ్రమంలో కళాశాల నడుపుతూ ఈరోజు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న కళాశాలకు యుజిసి అధికారులు అటానమస్ కళాశాలగా ప్రకటించడం అధికారులకు సిగ్గుచేటు అని దీనిపైన పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఓన్ బిల్డింగ్ లేని కళాశాలలకు ఏ విధంగా అటానమస్ పర్మిషన్ ఇస్తారు అనే ప్రశ్న ప్రజాస్వామ్యంలో అడగాల్సిన ప్రశ్నగా మిగిలి పోయిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం, తక్షణమే ఈ కళాశాలపై యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న దీనిపై చర్యలు తీసుకొని అటానమస్ గుర్తింపు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేని పక్షంలో ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేస్తున్నాం.

## అహోబిలం- బ్రహ్మోత్సవాల నిర్వహణపై హర్షం వ్యక్తం చేసిన :సీఎస్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 15 పల్లె వెలుగు**బ్రహ్మోత్సవాలలో భాగంగా జిల్లాలోని దిగువ అహోబిలం శ్రీ ప్రహ్లాదవరద స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) విజయానంద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న విజయానంద్ కు ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్,టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, బలిజ సత్రం అధ్యక్షుడు శెట్టి విజయ్ కుమార్ పూర?కుంభంతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్లను దర్శించుకున్న తరువాత ఆలయంలోని రంగ మండపంలో వేద ఆశీర్వాదం చేశారు. అహోబిలం మఠం లో 46వ పీఠాధిపతి వారి ఆశీస్సులు పొందారు. శ్రీక ృష?దేవరాయ బలిజ సత్రం అధ్యక్షుడు శెట్టి విజయకుమార్ మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ సెక్రటరీ విజయానంద్ అహోబిలేశ్వరుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం తరపున ఆలయ అభివ ృద్ధికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి,గూడూరు సంజీవ రాయుడు, ఎస్ ఎల్ రమణ గంగాధర్ ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బండలాగుడు పంద్యాలను ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కుమారుడు గౌరు జనార్దన్ రెడ్డి.



**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం ఓ%శీ%డుట్ల గ్రామంలో స్వయంభు లక్ష్మి రంగనాథ స్వామి,రంగల్ దర్వెశి ఖాద్రి స్వామి తిరునాళ మహోత్సవం లో పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితారెడ్డి గౌరు వెంకటరెడ్డి తనయుడు డైనమిక్ టిడిపి యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి బండలాగుడు పందాలను ప్రారంభించారు. తర్వాత ఆలయాలలో ప్రత్యేక పూజలు దర్గాలోతహేరాలు నిర్వహించారు. ఆయనకు ఆలయ సిబ్బంది అపూర్వ స్వాగతం పలికారు తదనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు,ఇక్కడ జరిగే తిరణాల మహోత్సవ జరిగే తిరుణాల లో ఇక్కడికి చాలా గ్రామాల నుంచి ఇతర జిల్లాల నుంచి వ ృషభరాలు వచ్చి గెలుపొందిన వాటికి బహుమతులు గెలుచుకొని స్వామివారి తిరణాల సందర్భంగా చాలామంది భక్తులు ఇక్కడికి రావడం ఒక ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని చెప్పుకోవచ్చును,ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ శ్రీనివాస రెడ్డి,మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, మురళీమోహన్ రెడ్డి, గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి.గంజర్ల గణేష్ రెడ్డి,హర్షవర్ధన్, రామక ృష?,పంట రామచంద్ర రెడ్డి క ృష? యాదవ్, దిలీప్ కుమార్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి,బుడ్డ శ్రీనివాసులు, రాజు నాయక్, బాబు నాయక్,షేక్ షేక్షావలి, మంచాలకట్ట,గని,తాండ, గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను కస్మాత్తుగా తనఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సెల్వియా.



**సి.కే.పల్లి ( సత్య సాయి జిల్లా ) మార్చి 15పల్లె వెలుగు** చెన్నే కొత్తపల్లి లోని వెల్దుర్తి గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. షుగర్, బీపీ,పేషెంట్లకు గర్భవేతులకు పరీక్షలు చేసి మందులు అందించారు. అయితే న్యామద్దల మమధ్యల మాద్యాల సచివాలయం పరిధిలో నిచిన్నపేట కార్యక్రమాన్ని డి ఎం హెచ్ ఓ సెల్వియా సాల్మన్ ఆకస్మితిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రజలకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. సలహాలు, సూచనలు ఇచ్చారు.

## ఏపీచీఫ్ సెక్రటరీ కలిసిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 15 పల్లె వెలుగు** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కే విజయానంద్ అహోబిల క్షేత్రానికి చేరుకున్నారు ఆయనకు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ విజయానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ విజయానంద్ తో కలిసి నరసింహస్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు చీఫ్ సెక్రటరీకి టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డికి సన్మాన కార్యక్రమం చేశారు

## శ్రీ మద్ధిలేటీ స్వామి ఆదాయం రూ 4 లక్షల 68 వేల 916 ఆదాయం.



**బేతంచెర్ల మార్చి 15పల్లె వెలుగు .** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామిదేవాలయంలోవెలసిన ప్రముఖ వైష?వ పుణ్యక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం అగు శ్రీ మద్దులేటీ స్వామి అమ్మవార్లను సుదూర ప్రాంతాలనుండి భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. ఉదయాన్నే స్నానాలు ఆచరించి గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు, తలనీలాలు వంటి మొక్కులు చెల్లించుకున్నారు. తద్వారా శ్రీ స్వామి వారి సేవాటికెట్లు, లడ్డుప్రదాలు, రూముల బాడుగలు మొదలగు వాటి ద్వారా ఈ శనివారం 4 లక్షల 68 వేల 916 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఉప కమిషనర్ %డ% శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలిపారు. శ్రీ స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదములను అందజేశారు.



# మదురైలో మిల్లెట్ ‘ఎన్ మినిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ ను సందర్శించిన



## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 15 అక్కడ జరుగుతున్న ప్రక్రియను, ఉత్పత్తిని పరిశీలించారు, ఇలాంటి యూనిట్ ను ఎమ్మిగనూరులో ఏర్పాటుకు క ృషి, ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి కలిగిస్తుంది తమిళనాడు రాష్ట్రం మదురై లో మిల్లెట్ ‘%చీ%’ మినిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరో యూనిట్ ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. అక్కడ నిర్వహణ సిబ్బందితో కలిసి జరుగుతున్న ప్రక్రియ, ఉత్పత్తి గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మన కర్నూలు జిల్లాతో పాటు ఎమ్మిగనూరు నియోజకవర్గం చాలా మంది రైతులు పంటలు సాగు చేస్తారు, మా ప్రాంతంలో కూడా ఇలాంటి సంస్థ పెట్టాలని విన్నవించడం జరిగిందని ఇందులో ఆ సంస్థ నిర్వాహకులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఇలాంటి యూనిట్లు ఏర్పాటు చేస్తే మా ప్రాంత రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి కలిగిస్తుంది. ఇందుకు కంపెనీ నిర్వాహకులు స్పందించి మీ ప్రాంతంలో నెలకొల్పేందుకు క ృషి చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.







# పరిసరాల పరిశుభ్రతే దైవత్వానికి ప్రథమ సోపానం

## ఎస్ జి టి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి. ఇంద్రావతి:









శిరివెళ్ళ:–మండల పరిధిలోని యర్ర గుంట్ల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వఛరే ధ్రా కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రారంభించారు. ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగాప్రారం భించిన స్వఛరేద కార్యక్రమం ఉదాత్తమైనదని స్వఛతే దైవత్వానికి ప్రథమ సోపాన మని తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టిక రహీత ఆంధ్రప్రదేశ్ సాధన మనందరి కర్తవ్యం మని అన్నారు. గతంలో పోల్చుకుంటే ఇటీవల కాలంలో క్యాన్సర్ రోగులు పెరుగుతు న్నారని దీని ప్రధాన కారణం ప్లాస్టిక్ వస్తువులతో నిల్వ ఉంచిన పదార్థాలు వాడమేన ని అందరూ గ్రహించాలన్నారు. ఈ సందఠరేగా విద్యార్థిని, విద్యార్థులు,ర్యాలీగా కళాశాల సమీప గ్రామమైన వెంకటాపు రం వరకు వెళ్లి గ్రామంలో ప్లాస్టి క్ నిషేధం గురించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ సంజయ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర,సిబ్బంది ,అనంత శివప్రసాద్, గురు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నిర్లక్ష్యం వల్ల బేబీ చనిపోయింది

### వాళ్లు అలా చెప్పడం బాధగా ఉంది,

### ఎమ్మిగనూర్ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ బాలాజీ కుమార్



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 15 ఎమ్మిగనూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ బాలాజీ కుమార్ మాట్లాడుతూ, గత 9వ తేదీన డెలివరీ కోసం సువార్తమ్మ ప్రభుత్వ హాస్పిటల్ కు రావడం జరిగింది. ఆమె హాస్పిటల్కు ఇన్ టైంలో రాకుండా రాత్రి 9 గంటలకు వచ్చింది. ఉదయం 9 గంటలకు వచ్చి ఉంటే డెలివరీ బాగా అయ్యుండేది. డెలివరీ ప్రాసెస్ మొత్తం ఇంటి దగ్గర అయిపోయింది. డెలివరీ అయిన తర్వాత బేబీ ఏడుస్తుంది అలాంటిదేమీ జరగకుండా పల్స్ పడిపోవడం గుండె స్లోగా కొట్టుకోవడం ఊపిరి ఆడక పోవడం, వలన కర్నూల్ జనరల్ హాస్పిటల్ కు ప్రమోట్ చేసాం, ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పిటల్ నుండి 108 లో కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్కు తరలిస్తుండగా, ఎమ్మిగనూరు ఎద్దుల మార్కెట్ దగ్గర ప్రైవేట్ హాస్పిటల్ లకు వెళ్లి అక్కడ బేబీని చూపిస్తే బేబీ చనిపోయింది డాక్టర్ చెప్పారు. అక్కడినుండి ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పిటల్కు వచ్చి క్యాజువల్టీలో పెట్టి అక్కడ ఉన్న నర్సులు బేబీని చూడగా చనిపోయిందని తెలిపారు. వెంటనే వార్డు బై సూపర్డెంట్ డాక్టర్ బాలాజీ కుమార్ కు ఫోన్ ద్వారా బేబీ చనిపోయిందని తెలిపారు. డాక్టర్ బాలాజీ కుమార్ టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు ఫోన్ చేసి ఇక్కడ సువార్తమ్మ డెలివరీ ఆయన బేబీ చనిపోవడం జరిగింది. మాకు రక్షణ కావాలని సి ఐ ని కోరినట్లు తెలిపారు. వెంటనే ఏఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుల్స్ హాస్పిటల్కు పంపించి అక్కడ జరుగుతున్న సమస్యలపై వాదోపవాదాల జరుగుతుండగా వారికి సర్ది చెప్పి సెక్యూరిటీ కల్పించారు. ప్రతి నెల మాకు డెలివరీ టార్గెట్లు 200 మాత్రమే ఉంటుంది, దాన్ని అధిగమించి 250 270 డెలివరీలు చేసాము. కర్నూలు జిల్లాలోని డెలివరీలో మొదటి స్థానంలో ఉన్న ఎమ్మిగనూరు హాస్పిటల్ ఉంది, అలాగే స్టేట్ లో కూడా డెలివరీలో పదో స్థానంలో ఉన్నామని తెలిపారు. నా మీద ఏదో దుర్దశమితో అంత డాక్టర్స్ నిర్లక్ష్యం వల్ల చనిపోయాడని చెప్పడం బాధాకరం వారు తెలిపారు.

# పదవ తరగతి పరిక్ష కేంద్రాలలో నిబంధనల ప్రకారం చీఫ్ పరీక్షల సూపర్డెంట్స్ విద్యార్థులకు వసతులు కల్పించాలి,,,,



### అలా కల్పించని ఎగ్జామ్ చీఫ్ సూపర్డెంట్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి,,,,,

### పి ఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 15 ఎమ్మిగనూరు నియోజవర్గ పరిధిలో 22 కేంద్రంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో చీఫ్ సూపర్డెంట్స్ విద్యార్థులకు నియమ నిబంధనల ప్రకారం మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ మీడియా ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజవర్గ పరిధిలో 2024/2025 పరీక్షల విద్యా సంవత్సరంలో ఎమ్మిగనూరు 14 కేంద్రాలు,నందవరం మూడు కేంద్రాలు గోనెగండ్ల మూడు కేంద్రాలు మొత్తం 20 పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు. ఫ్యాన్లు.ఆరోగ్యా ప్రదమ చికిత్స కిడ్స్ లు తదితర మౌళిక వసతుల ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూసుకోవాలి వారు కోరారు.అదె విధంగా ప్రతి ఒక్క విద్యార్థి పరీక్ష కేంద్రానికి సరైన సమయంలో చేరుకోవాలని అదేవిధంగా పరీక్ష కేంద్రాల దగ్గర జిరాక్స్ సెంటర్లను తెరవకూడదని వారు కోరారు.అలాగే జిల్లా రవాణా శాఖ అధికారి(%ూూూా=ుజ% ) వారు 10వ తరగతి కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యాలు కల్పించాలని వారు అన్నారు. పరీక్ష కేంద్రాలలో నిబంధన ప్రకారం వసతులు కల్పించని అలాంటి చీఫ్ సూపర్డెంట్స్ ను ఉపేక్షించమని వారు డిమాండ్ చేశారు. అనంతరం 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తు అలాగే విద్యార్థులు పదోతరగతిలో మంచి ఉత్తీర?త సాధించి ఉపాధ్యాయులకు అలాగే తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వివేక్ నవీన్ కార్తీక్ .పాల్గొన్నారు.

# డ్రైవర్స్ కాలని సుందరయ్య కాలనీల ప్రజల సమస్యలు పరిష్కరించండి.




బేతంచెర్ల మార్చి 15పల్లె వెలుగు బేతంచర్ల పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ, సుందరయ్య కాలనీ, అల్లా బకాష్ దర్గా కాలనీలలో త్రాగునీటి సమస్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ పట్టణ మండల కార్యదర్శులు వైబి. వెంకటేశ్వర్లు, ఎం.మధు శేఖర్ సంబంధిత అధికారులను కోరారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా, శనివారం నాడు , డ్రైవర్స్ కాలనీ, అల్లా బకాష్ దర్గా, సుందరయ్య కాలనీలను సందర్శించిన సిపిఎం పార్టీ నాయక బ ృందానికి, ఆయా కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సిపిఎం పార్టీ నాయకుల ద ృష్టికి తీసుకువచ్చారు. వారానికి ఒకసారి మాత్రమే నీళు వస్తున్నాయని, సీసీ రోడ్లు డ్రైనేజీ లేక విపరీతమైన విష సర్పాలు సంచరిస్తున్నాయని, రాత్రులు బయటకు వెళ్లాలంటే భయపడుతూ,బిక్కుబిక్కుమంటూ జీవించాల్సి వస్తుందని తెలిపారు. బేతంచెర్ల పట్టణమంతా గోరుకల్లు రిజర్వాయర్ నుండి,శుద్ధ జల వాటర్ సప్లై అవుతుంది కానీ, మా కాలనీలకు మాత్రం గోరుకల్లు నీళ్లు రాకపోవడం చాలా విడ్డూరంగా ఉందని వారన్నారు. కరెంట్ బిల్లులు విపరీతంగా పెరిగాయని అలాగే తల్లికి వందనం అమౌంటు ఇంతవరకు అమలు చేయకపోవడం ఎంతవరకు న్యాయమని వారన్నారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య, డ్రైనేజీ,సిసి రోడ్ల సమస్య విపరీతంగా ఉందని,ఈ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించే విధంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు తెలియజేయాలని వారుతెలిపారు.అనంతరం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సందర్శించిన సిపిఎం పార్టీ నాయక బ ృందం,కాలనీల ప్రజలు సచివాలయం –4 అధికారి కిషోర్ కు ఆయా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ కాలనీ ప్రజలు పార్వతమ్మ, పద్మావతి, రెహనా బి, లక్ష్మీదేవి, యువరాజు, నాగమ్మ, ఫక్కుర్బి, లలిత, లక్ష్మి, నరసింహా, టింగు, నాగరాజు, రాజబాబు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ కాశపోగు సంజన్నను చంపిన నిందితులను అరెస్టు చేయకపోతే మహా ఉద్యమం చేస్తామని

### జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘము హెచ్చరిక

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఈ సందఠరేగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా కర్నూల్ టౌన్ షరీఫ్ నగర్ నందు ఈరోజు వేకుజామున నాలుగు గంటల సమయం నందు మాజీ కార్పొరేటర్ మాదిగ కాశపోగు సంజన్న భజన కార్యక్రమం ముగించుకొని పోతూ ఉండగా కాపు కాచిన దుండగులు ఒక్కసారిగా వేటకొడవళ్ళు, కత్తులతో, విచక్షణ రహితంగా తల నరికి పారేయడం ఈ రాష్ట్రానికి కొరివి పెట్టులాంటిది. కర్నూలు జిల్లాలోని దళిత గిరిజనులు పైన రోజు రోజుకు ఎక్కడో ఒక చోట హత్యలు దాడులు మానభంగాలు కుల వివక్షత అంటరానితనం జరుగుతూనే ఉన్నాయి . వీటిని అరికట్టడంలో కర్నూలు జిల్లా అధికారులు విఫలమైతున్నారు. కర్నూలు జిల్లాలోన దళితులకు గ్రామంలోన కుల వివక్షత జరిగిందని పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదు ఇస్తే బాధితులను భయభ్రాంతులకు గురిచేసి రోజుల తరబడి కేసు కట్టుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ ముద్దాయిలకు వత్తాసు పలుకుతువుంటే, బాధితులు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘాన్ని ఆశ్రయిస్తే పోలీస్ స్టేషన్లో ముందు ధర్నాలు నిరసనలు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కట్టిస్తే కర్నూలు జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసులను విచారణ చేపట్టడంలోన డిఎస్పీలు రాజకీయ నాయకులకు, పై స్థాయిలో అధికారులకు లొంగి కావలసిగా ఎస్సీ ఎస్టీ కేసులను ఫాల్స్ చేయడం జరుగుతుంది ఈ ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు గారు కర్నూలు జిల్లా పోలీసులు పైన, రెవెన్యూ అధికారుల పైన ప్రత్యేక చొరవ పెట్టి ఎస్సీ ఎస్టీ కులాలకు అన్యాయం జరిగితే రక్షణగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని మాట్లాడి,కాశపోవు సంజన్నను ఎవరైతే చంపారో ఆ ముద్దాయిలను వెంటనే రిమాండ్ కు తరలించి, శిక్ష వేసి బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం కుటుంబంలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు 50 లక్షలు ఎక్స్రేషియో 5 ఎకరాలు పొలము,5 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, రాబోయే రోజుల్లోన దళిత గిరిజనులు దళిత గిరిజనుల మీద ప్రతాపాలు చూపకుండా ఆధిపత్య కులాల మీద ప్రతాపాలు చూపించి, సత్తా చాటుకోవాల తప్ప, చిల్లర డబ్బులకు చిల్లర మందుకు ఆశపడి బ్లాక్ మెయిల్, చీటింగ్ చేసి రెచ్చిపోతామంటే మా సత్తా ఏంటో చూపిస్తాము. తప్పుడు వారి మాటలు విని హత్యలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దండని హెచ్చరించి,రెండు మూడు రోజుల్లో కాశపోగు సంజన్న కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా నిలబడతామని వారు తెలిపారు




# ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 15 ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించుకోవాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం పొద్దుటూరు స్థానిక శ్రీరాములపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వర? ఆంధ్ర – స్వఛ్ ఆంధ్ర నిర్వహించారు. ఈ సందఠరేగా సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు సిబ్బంది ద్వారా అవగాహన కల్పిస్తామని అన్నారు. డాక్టర్ భరత్ నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైలం మార్చి 15పల్లె వెలుగు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) (15.03.2025) శ్రీమతి డి. ఎల్. కామేశ్వరి, హైదరాబాద్ వారిచే దేవీభాగవతం పై ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

# శాశ్వత అన్నప్రసాద విరాళం

శ్రీశైలం పల్లె వెలుగు 15.03.2025 శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ. 5,00,000 /–లను శ్రీ పి.ఆర్.ఎల్. ప్రసాద్, విజయవాడ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి



# ఇంటికన్నె ప్రాథమిక పాఠశాలలో ఎఐ పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన ఎంఈఓ




**కేసముద్రం, మార్చి 15 పల్లె వెలుగు** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశ బోధనకు ఉపయోగించనున్న కృత్రిమ మేధస్సు (ఎఐ) పైలట్ ప్రాజెక్టుకు కేసముద్రం మండలంలోని ఇంటికన్నె ప్రాథమిక పాఠశాల ఎంపికవగా శనివారం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. 3 నుండి 5 వ తరగతి విద్యార్థులకు పాఠ్య, సహ పాఠ్య అంశాలతో పాటు కృత్రిమ మేధస్సుపై పరిజ్ఞానం ఉండేలా శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సూచించారు. రానున్న కాలంలో భవిష్యత్తు అంతా కృత్రిమ మేధస్సు పై ఆధారపడి ఉంటుందని రోబోల ద్వారానే వార్తలు చదవడం, ఇంటి పనులు చక్కదిద్దడం లాంటి కీలకమైన పనులన్ని కూడా మనుషులతో సంబంధం లేకుండా యంత్రాలతోనే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల సంపత్ రెడ్డి, ఇంటికన్నె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా బాయి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెూంజి, ఇంటికన్నె గ్రామ కార్యదర్శి సరితా రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, యువజనులు పాల్గొన్నారు.



# లేబర్ శాఖలో ఖాళీల భర్తీ చేపట్టి కార్మికులను ఆదుకోవాలి.

**కేసముద్రం, మార్చి 15 పల్లె వెలుగు ):** లేబర్ డిపార్ట్మెంట్ లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్స్, డాటా ఎంట్రీ ఆపరేటర్స్, ఏఎల్ఓ, ఏసిఎల్, డిసిఎల్, జేసిఎల్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఏఐసీటియు కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వేముల వీరేష్, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్నల ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐసీటియు కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వేముల వీరేష్, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్నలు మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికులు రావాల్సిన క్లయిమ్ కొరకు ఆన్ లైన్ దరఖాస్తులు తీసుకొని 10 నెలలు దాటిన ఇంతవరకు సంక్షేమ బోర్డు నుండి కార్మికుల ఖాతాలలో డబ్బులు పడకపోవడంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతూ డబ్బుల కొరకు ఎదురు చూస్తున్నారని, ఇప్పటికైనా ఆ డబ్బులను జమ చేయాలన్నారు. భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పనిముట్లు ఇవ్వాలని, కార్మికులకు ఎలీలీణ సౌకర్యం రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు కల్పించాలన్నారు. కార్మిక శాఖ బాధ్యతలు చూస్తున్న ముఖ్యమంత్రి వీటిని పరిశీలించాలని కోరారు. వీటిని అమలు చేయనిచో దశల వారీగా పోరాటాలు చేపడతామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ధరావత్ రమేష్, మాచర్ల వెంకన్న, పాము రవి, యాకన్నపాల్గొన్నారు.

# మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం.

**ములుగు జిల్లా ప్రతినిధి పల్లె వెలుగు న్యూస్ మార్చి 15** రోజున ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ,జిల్లా వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో అవగాహన చైతన్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి భూపాలపల్లి జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య పాల్గొన్నారు. "ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ప్రతి ఏటా మార్చి 15 వ తేదీన జరుపుకుంటామని, ఈ సంవత్సరం "స్థిరమైన జీవన శైలికి ఒక సరైన పరివర్తన" అను అంశాన్ని ఎంపిక చేసి అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని,ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ,రాబోయే తరాలకు సరైన వాతావరణాన్ని కల్పించడం మన బాధ్యత అని,మన అవసరం మేరకు వస్తువులను,పరికరాలను కొనుగోలు చేసే క్రమంలో అసలు,నకిలీలను గుర్తించి బిల్లులు తీసుకొని భద్రపరచు కోవాలని,ఆరోగ్యాన్ని ఇచ్చే ఆహార పదార్థాలను,పండ్లు,కూరగాయలు తదితర సరుకులను సరైనవి చూసి కొనుగోలు చేసుకోవాలని, అనారోగ్యాన్ని కలిగించే కల్తీ,నకిలీ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,రైతులు విత్తనాలు,ఎరువులు,పురుగు మందులను కొనే క్రమంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకొని భద్రపరచి ఉంచుకోవాలని,ఒకవేళ నాణ్యత లేని, లోపభూయిష్టమైనవిగా తేలితే వినియోగదారుల కోర్టుకు ఫిర్యాదు చేసి నష్ట పరిహారం పొందే అవకాశం ఉంటుందని అన్నారు". ప్రస్తుత కాలంలో మన ఆహారపు అలవాట్లే ఆరోగ్యాన్ని నిర్దేశిస్తున్నాయని,హానికరం కాని ఆహార పదార్థాల్ని ఎంపిక చేసుకొని వినియోగించాలని,అందుకనుగుణంగా స్థిరమైన జీవన శైలికి ఒక పరివర్తన అవసరమని అవగాహన




కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పౌరసరఫాలశాఖ ఇన్చార్జి అధికారి మరియు మేనేజర్ బి. శ్రీరామ్ పతి,డిప్యూటీ తహసీల్దార్లు నితీష్, రామ్ చందర్, డాట ఎంట్రీ ఆపరేటర్ రాకేష్, ములుగు,భూపాలపల్లి వినియోగదారుల మండలి కోశాధికారి సంగ రంజిత్,సభ్యులు చుంచు రమేష్, చల్లగురుగుల రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్యాతం రాజేందర్ ఉపాధ్యాయులు శిరుప సతీష్,పిట్టల మల్లయ్య,హమీద్ , మదన్ మోహన్ , మల్లయ్య, చంద్రమౌళి, జాఫర్ అలీ, సత్యం, రజిత,తదితరులు పాల్గొన్నారు. తేది.15.03.2025 రోజున ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ,జిల్లా వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో అవగాహన చైతన్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి భూపాలపల్లి జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య పాల్గొన్నారు. "ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ప్రతి ఏటా మార్చి 15 వ తేదీన జరుపుకుంటామని, ఈ సంవత్సరం "స్థిరమైన జీవన శైలికి ఒక సరైన పరివర్తన" అను అంశాన్ని ఎంపిక చేసి అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని,ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ,రాబోయే తరాలకు సరైన వాతావరణాన్ని కల్పించడం మన బాధ్యత అని,మన అవసరం మేరకు వస్తువులను,పరికరాలను కొనుగోలు చేసే క్రమంలో అసలు,నకిలీలను గుర్తించి బిల్లులు తీసుకొని భద్రపరచు కోవాలని,ఆరోగ్యాన్ని ఇచ్చే ఆహార పదార్థాలను, పండ్లు,కూరగాయలు తదితర సరుకులను సరైనవి చూసి కొనుగోలు చేసుకోవాలని, అనారోగ్యాన్ని కలిగించే కల్తీ,నకిలీ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,రైతులు విత్తనాలు,ఎరువులు,పురుగు మందులను కొనే క్రమంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకొని భద్రపరచి ఉంచుకోవాలని,ఒకవేళ నాణ్యత లేని, లోపభూయిష్టమైనవిగా తేలితే వినియోగదారుల కోర్టుకు ఫిర్యాదు చేసి నష్ట పరిహారం పొందే అవకాశం ఉంటుందని అన్నారు". ప్రస్తుత కాలంలో మన ఆహారపు అలవాట్లే ఆరోగ్యాన్ని నిర్దేశిస్తున్నాయని,హానికరం కాని ఆహార పదార్థాల్ని ఎంపిక చేసుకొని వినియోగించాలని,అందుకనుగుణంగా స్థిరమైన జీవన శైలికి ఒక పరివర్తన అవసరమని అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పౌరసరఫాలశాఖ ఇన్చార్జి అధికారి మరియు మేనేజర్ బి. శ్రీరామ్ పతి,డిప్యూటీ తహసీల్దార్లు నితీష్, రామ్ చందర్, డాట ఎంట్రీ ఆపరేటర్ రాకేష్, ములుగు,భూపాలపల్లి వినియోగదారుల మండలి కోశాధికారి సంగ రంజిత్,సభ్యులు చుంచు రమేష్, చల్లగురుగుల రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్యాతం రాజేందర్ ఉపాధ్యాయులు శిరుప సతీష్,పిట్టల మల్లయ్య,హమీద్ , మదన్ మోహన్ , మల్లయ్య, చంద్రమౌళి, జాఫర్ అలీ, సత్యం, రజిత,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జేఏసీ జిల్లా అధ్యక్షునిగా పందుల సారయ్య నియామకం.

**కేసముద్రం, మార్చి 15 పల్లె వెలుగు:** ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన పందుల సారయ్య రాష్ట్ర అధ్యక్షులు పులిగిల్ల బాలయ్య ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ నత్తి కోర్నేల్ నియమించారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన కందుల సారయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఎన్నో ఒడిదుడుకులతో గత 30 సంవత్సరాలుగా చేస్తున్నామని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు మేరకు అసెంబ్లీలో షమీం అత్తరు ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ వేసి దానిపై సర్వే చేయించి వర్గీకరణ చేయించి మంత్రివర్గంతో ముసాయిదా తీర్మానం చేయించడం హర్షనీయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ ప్రభుత్వానికి, కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి మాదిగలు, మాదిగ ఉపకులాలు ఎల్లవేళలా రుణపడి ఉంటాయన్నారు. అసెంబ్లీ ద్వారా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# వరంగల్ నగరంలో ఓ కిలాడి లేడి అరాచకాలు

**పాఠశాలకు వెళ్లే ముక్కుపచల్లారని బాలికలే టార్గెట్**

**డ్రగ్స్ ఇచ్చి వారిపై అత్యాచారాలు చేపిస్తున్న కిలాడి**

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 15 పల్లె వెలుగు:** డ్రగ్స్ కు బానిసైన ఓ కిలాడీ లేడి స్కూళ్లకు వెళ్లే అమాయక ఆడపిల్లలను టార్గెట్ చేసింది. మత్తు మందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన కొందరు దుండగులు కొన్ని రోజులుగా ఎన్నో అకృత్యాలు పాల్పడ్డారు. చివరకు వీరి ఘోరాలు చూసి ఏకంగా పోలీసులే షాక్ అయ్యారు. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే అందరిలో వణుకు పుడుతోంది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొన్నాళ్లుగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసముంటోంది. సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్ కు అలవాటు పడిన ఓ యువతితో పాటు మరో నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడ్డారు. వీరంతా పాఠశాలలకు వెళ్లే విద్యార్థినులను టార్గెట్ చేసుకుని దారుణాలకు పాల్పడుతున్నారు . వరంగల్లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద తరచూ రెక్కీ నిర్వహించేవారు. ఈ కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో మాటలు కలిపి పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపేది.. అలా పరిచయం పెంచుకుని అలా సరదాగా బయటకు వెళ్లామని చెప్పి కిడ్నాప్ చేస్తుండేది. ఆ తర్వాత బాలికలకు డ్రగ్స్ ఇచ్చి తన గ్యాంగ్ లోని మానవ మృగాలకు బాలికలను అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి లైంగిక దాడులకు పాల్పడేవారు. ఆ తర్వాత బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఇలా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు భావిస్తున్నారు.

**అసలు విషయం వెలుగులోకి..** రెండు రోజుల క్రితం వరంగల్ మిల్స్ కాలనీ కు చెందిన బాలిక కిడ్నాప్ కు గురయ్యింది. దీంతో బాలిక తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండు రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి చేరుకుంది. ఈ విషయాన్ని పోలీసులకు తెలపగా అసలేం జరిగిందని బాలికను ప్రశ్నించగా మొత్తం వివరాలను వెల్లడించింది. కాగా తనను ఓ మహిళ కొన్ని రోజుల క్రితం పరిచయం చేసుకుందని, బయటకు వెళ్లామని చెప్పి తీసుకెళ్లిందని పేర్కొంది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తనకు గుర్తురావడం లేదని చెప్పింది. దీంతో పోలీసులు వెంటనే బాలికను హాస్పిటల్కి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించగా డ్రగ్స్ పాజిటివ్ తేలింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. డ్రగ్స్ గ్యాంగ్ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. వీరి అకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు షాక్ అవుతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే భయపడిపోతున్నారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.



# వేసవిలో ప్రజలు కూలీలు, కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్య ప్రోగ్రాం ఆఫీసర్, అసంక్రమిత వ్యాధుల అధికారి, కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్..



**ములుగు జిల్లా బ్యూరో : పల్లె వెలుగు మార్చి 15** తాడ్వాయి మండలంలోని ప్రజలు

వేసవి సీజన్ ప్రారంభంలో నే ఎండలు మండిపోతున్నాయి. ఉషో?గ్రతలు 38 డిగ్రీలు దాటుతుంది. ప్రజలు ఎండ వేడి ని తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురై వాంతులు, విరోచనాలతో అస్వస్థకు గురయ్యే అవకాశముంది. ముందస్తు చర్యలు తీసుకోవాలని, లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతే ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చు అని ఇలా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచిస్తున్నారు. శనివారం నవ తెలంగాణ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

**వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశాం ..** వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశాం. వడదెబ్బ బారిన పడకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ, ప్రజల్లో, కూలీలు, కార్మికులు, విద్యార్థులలో అవగాహన తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. ప్రచార కరపత్రాలు పంపిణీ చేసాం. సిబ్బందితోపాటు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్ల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

**తల, శరీరానికి ఎండ తగలకుండా చూసుకోవాలి ..** కూలీలు, కార్మికులు చల్లగా ఉండే సమయాల్లోనే పనులు చేయాలి ఉదయం 10 గంటల లోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయటకు వెళ్లాలి. మంచి నీటితో పాటు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణం తాగాలి. బయటకు వెళ్ళినప్పుడు కాటన్ దుస్తులు ధరించాలి.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర సేవలు ..** ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆర్ ఎల్, ఎన్ ఎస్ ఎస్ గ్లూకోజ్ బాటిల్ అందుబాటిళ్లు అందుబాటులో ఉన్నాయి. అత్యవసరమైన మాత్రలు నిల్వ ఉన్నాయి. ప్రతి ప్రాథమిక కేంద్రంలో అత్యవసర సేవలు అందుతాయి. అంతేకాకుండా మంగపేట, ఏటూరు నాగారం, వాజేడు, పేరూరు హాట్ స్పాట్ ప్రాంతాలలో మిరప తోటలలో, ఇసుక ర్యాంపుల వద్ద పనిచేసే కూలీలకు తొందరగా వడదెబ్బ కలిగే అవకాశం ఉన్నందున వీరికి ప్రతిరోజు ఆశలు ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటారు. వారానికి రెండుసార్లు మెడికల్ ఆఫీసర్లు వచ్చి పరిశీలించే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎండ దెబ్బ తగిలిన వ్యక్తులకు హానికలకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి ..** వేసేవిలో చిన్న పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలి. చికెన్ ఫాక్స్, మీజిల్స్ వ్యాధులు వస్తుంటాయి. వారు ఎండలో ఎక్కువగా ఆటలు ఆడకుండా బయట తిరగకుండా చూసుకోవాలి.

# విద్యార్థులు కష్టపడి చదివితే గుర్తింపు వస్తుంది




**మల్కాజ్గిరి పల్లె వెలుగు: మార్చి 15:** కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని హైకోర్టు సీనియర్ అడ్వకేట్ అహ్మద్, మల్కాజిగిరి ఎస్ ఐ కొండల్ లు అన్నారు. శనివారం మల్కాజిగిరి మౌలాలి ఆర్టీసీ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లను సెవెన్ రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు సీనియర్ అడ్వకేట్ నజీరుద్దీన్ హైమద్, మల్కాజిగిరి ఎస్ ఐ కొండల్ ,ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్, సీనియర్ జర్నలిస్ట్ మనోహర్ లో హాజరయ్యారు. ఎగ్జామ్ ప్యాడ్ లను అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని రానున్న బోర్డ్ ఎగ్జామ్స్ కి కష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు,ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేస్తున్న పౌండేషన్ వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాన్యవర్ కాన్షిరాం ఆలోచన విధానం తోనే బహుజన రాజ్యాధికారం సాధ్యంలి

# మాన్యవర్ కాన్షీరాం ఆలోచన విధానం తోనే బహుజన రాజ్యాధికారం సాధ్యం



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 15( పల్లె వెలుగు** బహుజన్ సమాజ్ పార్టీ( బి ఎస్ పి .) ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ( బి ఎస్ పి )వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరామ్ 91వజయంతిలికార్యక్రమాన్ని స్థానిక ములుగు జిల్లా రిటైర్డ్ భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు పాల్గొనీ మాట్లాడుతూ కాన్షీరామ్ గారు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, గొప్ప సామాజిక సంస్కర్త, దార్శనికుడు,మరియు రాజకీయ వ్యూహకర్త. కౌలాలంపూర్, సింగపూర్ లో జరిగిన ప్రపంచ వెనుకబడిన తరగతుల కానారేన్సలో కాన్షిరాం మాట్లాడుతూ కులం అనేది ఒక కత్తి లాంటిది. ఇప్పటివరకు అది ఆదిపత్య వర్గాలకు ఆధిపత్యాన్ని బలపరచే ఆయుధంగా ఉపయోగించబడింది కానీ నేను దానికి రెండో వైపు పదును పెట్టాను. ఇకపై, అదే కత్తి ఆధిపత్య కుల లబ్ధిదారులకు కూడా ఇబ్బంది కలిగించగలదు అన్నారులికులాలను సమీకరించి కులరహిత బహుజన సమాజాన్ని తయారు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ( బి ఎస్ పి ) ములుగు జిల్లా ఇన్చార్జి లు మైస సతీష్,, పసులాది ముకేష్,,జిల్లా ఉపాధ్యక్షుడు కలువల నరేష్,,అసెంబ్లీ అధ్యక్షుడు కొగిల అజయ్ కుమార్,,అసెంబ్లీ నాయకులు అశోక్ యాదవ్,బుర్రి దేవేందర్,,గడ్డం ప్రవీణ్,, విషు?,, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు...

# అగ్నికి ఆహుతి అవుతున్న అడవితల్లి




## పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు

## బాధ్యులు ఎవరు ?

## బంబేలతున్న ఏజెన్సీ వాసులు

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 15పల్లె వెలుగు** ములుగు జిల్లా తాడ్వాయి మండలం అడవులు దట్టమైన అడవు లకు ప్రతిరూపం. ఈ అభయారణ్యంలో ఎర్రగడి మంటలతో విలువైన పచ్చని మొక్కలు, ఇప్పుడిప్పుడే ఎదిగే చెట్లు, మంటలకు ఖాళీ బూడిదవుతున్నాయి. వేసవి ప్రారంభం అయిందంటే చాలు అడవుల్లో ఎటువైపు నుండి మంటలు మడుతాయో, వీచే గాలులకు మంటలు వ్యాపించుకుంటూ గ్రామాల్లోకి వస్తాయోనని అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి గిరిజనులు, స్థానికులు బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీస్తుంటారు. ఫిబ్రవరి 25 న బంధాల ఏజెన్సీలోని పోచ్చాపూర్ ఏజెన్సీలో అల్లం మంగయ్య కు సంబంధించిన రెండు ఎకరాల మామిడి తోట ఖాళీ బూడిదయింది. అంతకుముందు ఒడ్డుగూడెంలో చేల చిన్న ఎర్రయ్య ఆదివాసి రైతు కు సంబంధించిన ఐదు ఎకరాల మామిడి తోట కాలీ దగ్ధమైపోయింది. వేసవికాలం సీజన్ ప్రారంభం కావడంతో చెట్ల ఆకులు రాలి ఎండలకు ఎండి అగీ పడగానే దావనంగా మంటలు వ్యాపిస్తున్నాయి. శనివారం మండలంలోని బీరెల్లి బయ్యారం రోడ్డు పై బంజర ఎల్లాపూర్, నాంపల్లి బంజర గ్రామాల మధ్యలో నీళ్ల ఒర్రె ప్రాంతాల్లో అడవులు విచ్చలవిడిగా కాలిపోతున్నాయి. అటవీ శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని వన ప్రేమికులు అంటున్నారు. ప్రతి సంవత్సరం వేసవికాలం వచ్చిందంటే అటవీశాఖ అధికారులు అగ్నికి ఆహుతి అవుతున్న మంటలను ఆర్పేందుకు చేపడుతున్న చర్యలు ఇబ్బందిగా మారి, సవాలుగానే మారుతుంది. వైల్డ్ లైఫ్ ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ నరేందర్ ను వివరణ అడగగా.. అడవిలో ఏర్పడిన మంటలు నివారణకు చర్యలు చేపడుతున్నామని వైల్డ్ లైఫ్ ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ నరేందర్ వివరించారు. ఏజెన్సీ వాసులకు మండల నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రజల భాగస్వామితోనే వీటి నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com